# ఈరోజు

సంపుటి 3 సంచిక 231 | హైదరాబాద్, అక్టోబరు 01 ఆదివారం 2023 | 4 పేజీలు | వెల : 2.00


## బీజేపీలో చేరిన మాజీ మంత్రులు

**హైదరాబాద్ :** మాజీ మంత్రులు చిత్తరంజన్ దాస్, కృష్ణ యాదవ్ బీజేపీలో చేరారు. ఇవాళ బీజేపీ స్టేట్ ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో పార్టీలో జాయిన్ అయ్యారు. వీరితో పాటు ఇటీవలే బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన సిర్పూర్ కాగజ్ నగర్ జడ్పీటీసీ నీరెడ్డి రేఖ పార్టీలో చేరారు. వీరందరికీ కిషన్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తదితరులు పాల్గొన్నారు. కృష్ణయాదవ్ ఆగస్ట్ 30నే బీజేపీలో చేరడానికొచ్చినప్పటికి చేరికను ఆపిన కిషన్ రెడ్డి ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కృష్ణాయాదవ్ అంబర్ పేట నుంచి బీజేపీ టికెట్ ఆశిస్తుండగా చిత్తరంజన్ దాస్ కల్వకుర్తి నుంచి పోటీ చేయనున్నారు.



## చంద్రబాబు అరెస్టు దురదృష్టకరం

### ఈ వయసులో అలా చేయటం సరికాదు

- సిద్దిపేటలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- మన అభివృద్ధిని కీర్తించారంటూ వ్యాఖ్య
- కాంగ్రెస్, బీజేపీకి దూరదృష్టి లేదని విమర్శ

ఈరోజు ప్రతినిధి: సిద్దిపేట, నంగునూరు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దురదృష్టకరమని రాష్ట్ర ఆర్థికమంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ వయసులో ఆయనను అరెస్టు చేయడం సరికాదు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించనున్న ఆయిల్‌పామ్ ...

## లోయలో పడ్డ పర్యాటకుల బస్సు..

### తొమ్మిది మంది మృతి

తమిళనాడు:ఈరోజు ప్రతినిధి: తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. పర్యాటకులతో వెళ్తున్న బస్సు నీలగిరి జిల్లా కున్నూర్ – మెట్టుపాళయం జాతీయ రహదారిపై పక్కనే ఉన్న 50 అడుగుల లోయలో పడిపోయింది. ఘటన జరిగిన సమయంలో 54 మందితో వెళ్తున్న టూరిస్ట్ బస్సు బోల్తాపడింది. ప్రమాదంలో తొమ్మిది మంది మరణించినట్లుగా తెలుస్తున్నది. ఘటనలో చాలా మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇందులో కొందరిని రక్షించి కున్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మరికొందరి కోసం గాలిస్తున్నారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. అయితే, ఊటీకి వెళ్లి తెన్‌కాశికి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం జరిగిన జరిగినట్లు తెలుస్తున్నది.



# హ్యాట్రిక్ కొడతాం!

## మళ్లీ వచ్చేది... కేసీఆర్ సర్కారే!

- వారెంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన గొప్ప వ్యక్తి ఎన్‌టీఆర్
- తెలంగాణ ప్రజల కీర్తిని ఎగురవేసిన ఘనత కేసీఆర్‌దే
- ఎన్‌టీఆర్ పేరు ఉన్నందుకే రెండుసార్లు మంత్రినయ్యా
- ఖమ్మం, సత్తుపల్లి సభల్లో మున్సిపల్ మంత్రి కేటీఆర్

**ఉమ్మడి ఖమ్మం,** ఈరోజు ప్రతినిధి: రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని, ఆగం కాకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారధిరెడ్డిలతో కలిసి ఖమ్మం జిల్లాలో శనివారం రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి.. ఖమ్మం నగరం, సత్తుపల్లి పట్టణాల్లో జరిగిన బహిరంగ సభల్లో ఘాటు వాఖ్యలు చేశారు. 150 ఏళ్ల కింద పుట్టిన కాంగ్రెస్ పార్టీ వారెంటీ అయిపోయిందని, ఆ పార్టీ సచ్చిన పీనుగలాంటిదని, పార్టీలో కప్పల తక్కెడగా ఉందని ఆరోపించారు. వారెంటీ లేని పార్టీ 6 గ్యారెంటీలతో మాయచేసి మభ్యపెట్టేందుకు వస్తోందని, ముసలి నక్క లాంటి కాంగ్రెస్‌ను నమ్మితే మేకల మందకు తోడేలును కాపలాగా పెట్టినట్లే

(మిగతా 2లో..)

ఖమ్మం క్రీడా మైదానంలో ఫుట్‌బాల్ ఆడుతున్న కేటీఆర్





# మాకేం తక్కువ?

## పాతబస్తీ బయట 6 సీట్లివ్వండి

- కర్నాటక తరహాలో గెలిచి చూపిస్తాం
- ఏఐసీసీ ముందు ముస్లిం లీడర్ల ప్రతిపాదన
- టికెట్ల కోసం 50 మంది ముస్లిం నేతల దరఖాస్తు
- కాంగ్రెస్ లో తెరపైకి కొత్త డిమాండ్
- 34 సీట్లు కావాలంటున్న బీసీ నేతలు
- సామాజిక సమీకరణాలు
- పరిశీలించాలన్న రాహుల్
- తలపట్టుకుంటున్న స్క్రీనింగ్ కమిటీ!
- అక్టోబర్ ఫస్ట్ వీక్ లో 62 మందితో జాబితా..?

ఈరోజు ప్రతినిధి:

ముస్లింలంటే పాతబస్తీకే పరిమితమా..? బయట టికెట్లు ఇవ్వండి గెలిచి చూపిస్తాం అంటున్నారు మైనారిటీ లీడర్లు! కాంగ్రెస్ అధిష్టానం ముందు తెలంగాణ వ్యాప్తంగా కనీసం ఆరు టికెట్లు ఇవ్వాలని ముస్లిం లీడర్లు ప్రతిపాదన పెట్టారు. అసెంబ్లీ టికెట్ల కోసం యాభై మంది ముస్లిం నేతలు దరఖాస్తు చేసుకున్నారు. పాతబస్తీలోనూ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపితే గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం 34 సీట్లు ఇవ్వాలని ఓబీసీ లీడర్లు పట్టుబడుతున్న ఈ తరుణంలో ముస్లిం నేతల ప్రతిపాదన స్క్రీనింగ్ కమిటీకి మరో సమస్యలా మారింది.

(మిగతా 2లో..)

## 2వేల నోట్ల మార్పిడికి గడువు పొడిగింపు

### అక్టోబర్ 7వరకు అవకాశం : ఆర్‌బిఐ వెల్లడి



ముంబయి :ఈరోజు ప్రతినిధి: రూ.2,000 నోట్ల మార్పిడికి గడువు పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిర్ణయం తీసుకుంది. పెద్ద నోటు మార్పిడి, డిపాజిట్‌కు తొలుత సెప్టెంబర్ 30 నాటికి గడువు విధించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 7వరకు ప్రజలు నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్‌బిఐ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. రూ.2000 నోట్ల ఉపసంహరణపై సమీక్ష జరిపిన ఆర్‌బిఐ మరోసారి నోట్లను మార్పుకునేందుకు గడువును పొడిగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అప్పటి వరకు ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.2వేలనోట్లు చట్టబద్ధంగా చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది. 2023 మే 16న రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. దాదాపు 93 శాతం నోట్లు బ్యాంక్‌లకు తిరిగి వచ్చాయని సెప్టెంబర్ 2న తెలిపింది. బ్యాంక్‌లకు చేరిన మొత్తం నోట్లలో 87 శాతం డిపాజిట్ల రూపంలోకి రాగా.. 13 శాతం కరెన్సీనీ నోట్ల రూపంలోకి మార్చుకున్నారు. ఎవరివద్దనైనా రూ.2000 నోట్లు ఉంటే ఈ వారం రోజుల్లోనే బ్యాంకుల్లో, పోస్టాఫీస్‌లలో మార్చుకోవచ్చని సూచించింది.

# టార్గెట్ మోడీ!

## మళ్లీ తెరపైకి భారాస వర్సెస్ భాజపా

- మారుతున్న రాజకీయ సమీకరణాలు
- ప్రధాని పర్యటన నేపథ్యంలో ప్రశ్నల దాడి
- తెలంగాణ పుట్టుకను అవమానించారని ఫైర్
- నిధులు, విభజన హామీలు, జాతీయ హోదా

2014-18 ఎన్నికల హామీలు ఏమయ్యాయి..?

- పార్లమెంట్ సాక్షిగా విషం కక్కారని విమర్శలు
- నిలువెల్లా విషం.. ప్రతిసారి వివక్ష
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- పాలమూరులో అడుగు పెట్టే హక్కు లేదు
- భారాస నేతల మూకుమ్మడి మాటల యుద్ధం

ఈరోజు ప్రతినిధి: భారాస అధిష్టానం మారుతున్న రాజకీయాలతో పాటు విమర్శల దాడిని మార్చింది. కాంగ్రెస్ నుంచి రూట్ భాజపాకు టర్న్ చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ రెండు రోజుల తెలంగాణ పర్యటన నేపథ్యంలో విమర్శల పర్వానికి దిగుతున్నారు. తెలంగాణ పుట్టుకను ప్రశ్నించడంతోపాటు ఇక్కడి ప్రజల్ని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ సాక్షిగా అనేకసార్లు తెలంగాణపై విషం కక్కారని ప్రశ్నిస్తున్నారు. పాలమూరులో అడుగు పెట్టే అర్హత మోడీకి లేదని మండిపడుతున్నారు. మోడీతో పాటు తెలంగాణ బీజేపీ నాయకులు క్షమాపణలు చెప్పాలని భారాస డిమాండ్ చేస్తోంది. తెలంగాణపై నిలువెల్ల విషం పెట్టుకొని మాట్లాడుతున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు అని నిలదీస్తున్నారు. మరోవైపు విభజన హామీలు, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా అంశాన్ని లేవనెత్తుతున్నారు. యావత్ తెలంగాణ సమాజమే కాదు.. పాలమూరు జిల్లాకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని భారాస నేతలు కమలనాథులపై ప్రశ్నలు సంధిస్తున్నారు. పాలమూరుకు ఏం చేశారని వస్తున్నారని మోడీ టార్గెట్‌గా విమర్శలు కురిపిస్తున్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వ్యతిరేకి అనే విధంగా జనంలోకి వెళ్లేలా భారాస ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర బీజేపీ నేతల తీరును సైతం ఏకపారేసే పనిలో పడ్డారు. వరుస పెట్టి వారం రోజుల వరకు

(మిగతా 2లో..)

# ట్విట్టర్ వార్

## వేడి పుట్టిస్తున్న పిట్టకూతలు

- కేటీఆర్ కౌంటర్‌కు రేవంత్, కోమటిరెడ్డి కౌంటర్
- స్కామ్‌గ్రెస్‌కు నో చెప్పండి : కేటీఆర్
- తండ్రికి చలి జర్వం వస్తే...కొడుక్కు మతితప్పింది : రేవంత్
- కే (కల్వకుంట్ల) ట్యాక్స్ వసూళ్లు : కోమటిరెడ్డి

ఈరోజు ప్రతినిధి: -హైదరాబాద్

రాష్ట్ర రాజకీయాల్లో పిట్టకూతలు (ట్విట్టర్) ఎన్నికల వేడి పుట్టిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతలు ట్విట్టర్ వేదికగా విమర్శల యుద్ధం చేస్తున్నారు.సభలు, సమావేశాల్లో ఒకరిపై ఒకరు విమర్శల బాణాలు ఎక్కుపెడుతూనే...ట్విట్టర్లో పదునైన విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారి స్కామ్‌గ్రెస్‌గా రూపాంతరం చెందిందంటూ మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్‌కు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీటుగా స్పందించారు. రాష్ట్రంలో కల్వకుంట్ల (కే) ట్యాక్స్ విధించిదంటూ ఎదురుదాడి చేశారు. కాంగ్రెస్ హామీలతో సీఎంకు చలిజ్వరం వచ్చింది, కొడుకుకు మతి భ్రమించింది అంటూ ఎద్దేవా చేశారు. వెరసి బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య ట్విట్టర్ వార్ ఆసక్తిగా మారింది.

### స్కామ్‌గ్రెస్‌కు నో చెప్పండి : మంత్రి కేటీఆర్

రాష్ట్రంలో స్కామ్‌గ్రెస్‌కు తెలంగాణ ప్రజలు నో చెప్పాలంటూ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. కర్నాటకలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్‌కు నిధులు ఇచ్చేందుకు అక్కడి బిల్డర్లకు రూ 500లే చదరపు అడుగు ఇచ్చిందని పేర్కొన్నారు. 'రాజకీయ ఎన్నికల పన్ను' విధించడం ప్రారంభించిందని తెలిపారు. పాత అలవాట్లు చనిపోతాయి కానీ 'గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్‌కు దాని రిచ్ స్కామ్‌ల వారసత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. 'స్కామ్‌గ్రెస్' అని పేరు మార్చినట్లు వివరించారు. ఎంత డబ్బు ముట్టజెప్పినా తెలంగా

(మిగతా 2లో..)

# తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం

## జాతీయ పార్టీలతో రాష్ట్రాలకు జరిగేఅభివృద్ధి శూన్యం

## దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీలకే ప్రజల ఆసక్తి చెబుతున్నారు అంటున్న సర్వేలు.



ఖమ్మం సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి ఈ పదేళ్లలో బిఆర్ఎస్ (కేసీఆర్) ప్రభుత్వం చేసింది. మిషన్ కాకతీయ వంటే కార్యక్రమాలతో చెరువులు కుంటలపూడికలు తీసి నీళ్ల అందించి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం,24 గంటల విద్యుత్తును అందించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి చెంది గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళే పరిస్థితి నుండి నేడు తెలంగాణకే వలస వచ్చేలా అభివృద్ధి చెందింది తెలంగాణ రాష్ట్రం,రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, అర్హులందరికీ పెన్షన్స్, దళిత బిసి బంధువులను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగేందుకు ద్రోహత పడింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రపార్టీలకే పట్టం కడితే స్థానిక సమస్యలపై పట్టుతో సమస్యల పరిష్కరించేందుకు సొంత నిర్ణయాలు ఉంటాయి, జాతీయ పార్టీలకు పట్టం కడితే జాతీయ స్థాయి నుండి అభివృద్ధి చేయాలంటే అనేక అవాంతరాలు ఎదురవుతాయి,జాతీయ పార్టీ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థులను ఇప్పటివరకు ప్రకటించలేదు. కనీసం ముఖ్యమంత్రి ఎవరు అనేది కూడా ప్రకటించేందుకు అయోమయంలో ఉంది కాంగ్రెస్.. ఇలా ఉంటుంది జాతీయ పార్టీ కాంగ్రెస్ పరిస్థితి..సమర్ధవంతమైన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటేనే కదా రాష్ట్ర ప్రజలకు కూడా సంక్షేమ పథకాలు అభివృద్ధి చెందడంతో రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే గాని ప్రజలు అతను సమర్ధుడా కాదా అనే విషయాన్ని నిర్ణయించుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయగలుగుతారు,బిఆర్ఎస్ పార్టీ అలా కాదు అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది.. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందో ప్రజలు ఏ పథకాలు పొంది ఉన్నారు అనే విషయాలను.. ప్రజల ముందు ఉంచింది అభివృద్ధి ఉంది అనుకుంటే మరొకసారి టిఆర్ఎస్ పార్టీని ప్రజల ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తారని సీఎం కేసీఆర్ వారి మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు ప్రజలను కోరుతున్నారు.

## పొల్లేపల్లి నుండి ప్రకాష్ నగర్ వరకు మున్నేరు నదికి ఇరువైపుల 690 కోట్లతో నిర్మించే కాంక్రీట్ గోడ నిర్మాణం

### శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్



ఖమ్మం సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: ఖమ్మం పట్టణం కాల్వోడ్డు నందు పొల్లేపల్లి నుండి ప్రకాష్ నగర్ వరకు మున్నేరు నదికి ఇరువైపుల నిర్మించే కాంక్రీట్ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల తారకరామారావు,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి,ఎంపీలు నామా నాగేశ్వరరావు ,వద్దిరాజు రవిచంద్ర,పార్థసారధి రెడ్డి ,ఎమ్మెల్సీ తాత మధుసూదన్,మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు పాల్గొన్నారు.

## 119వ రోజు ప్రగతి యాత్ర



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే కె పి వివేకానంద్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కమీషనర్ రామకృష్ణ రావు, 3,4,6,22,23,24,%ఽ%2వ డివిజన్ల పరిధిలో ప్రగతి యాత్ర లో భాగంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్లు కలిసి పాద యాత్ర చేసారు. పాదయాత్ర లో భాగంగా 16 చోట్ల 7కోట్ల 6 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నిధుల కొరత లేకుండా దశలవారీగా నిజాంపేట్ ని అభివృద్ధి పరుస్తున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ని ఒక ఆదర్శవంతమైన మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక డివిజన్ స్వతంత్ర్య కార్పొరేటర్లు శ్రీరాములు,వెంకట రామయ్య, వాణీ , పైడి మాధవి,సుజాత,లక్ష్మి కుమారి,బిఆర్ఎస్ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ యాదవ్, ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు,ఆయా డివిజన్ అధ్యక్షులు అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా విభాగాల అధికారులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,బస్తీ వాసులు,స్థానిక నివాసులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలను ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపందచర్య



చంద్రుగొండ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రాష్ట్ర మంత్రి కేటియర్ భద్రాచలం పర్యటన సందర్భంగా....ప్రతిపక్షాలను-ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్య విధానమని....ఇందులో భాగంగా నేటి తెల్లవారుజామున జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వీరబాబు, చంద్రుగొండ మండల అధ్యక్షుడు ఎస్కే వాసిం పాషా ని ముందస్తు అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నాంది పలుకుంతుందని....భద్రాచలానికి పెద్ద దొర కేసీఆర్ కేటాయిస్తానన్న 100-1000కోట్ల ముచ్చటను...చిన్న దొర కేటీఆర్ ని ఎక్కడ అడుగుతారో-మరెక్కడ నిలదీస్తారోనని ఇలా దొంగచాటు పర్యటనలు చేసుకుంటూ రావడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నారు.

## మంచి మనసున్న మహా నాయకుడు వైరా ఎమ్మెల్యే..: మంత్రి కేటీఆర్ కామెంట్స్



వైరా డివిజన్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: వైరా నియోజకవర్గం కొనిజర్ల మండలం అంజన పురం గ్రామంలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో సుమారు 250 కోట్ల రూపాయలతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం శంకుస్థాపన కేటీఆర్ చేశారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవి ఎండిపోయిన గడ్డితో సమానం అనగా టికెట్ పదవి శాశ్వతం కాదంటూ మనిషి జీవితమే శాశ్వతం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ నుండి 10 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తను ఎమ్మెల్యే పదవిలో ఉండగా రిజర్వేషన్ శాతాన్ని పెంచడం అదృష్టమని అంతకుమించి ఇంకేమీ కావాలని అన్నారు. నాకు పదవి కన్నా కెసిఆర్ ప్రేమ ఉంటే చాలని అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎంతో కృషితో అభివృద్ధికి తన శ్రమకు మించి అభివృద్ధి చేశానని చివరి వరకు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ రాములు నాయక్ ను పొగడ్తలతో ముంతెచ్చారు. రాముల నాయకుడు టికెట్ కేటాయించకపోయినప్పటికీ ఆయన పార్టీకి కట్టుబడి పని చేస్తానని పలుమార్లు అన్నారని రాములు నాయక్ మానవతవాదని వైరా ప్రజల మనసే కాక నా మనసు కూడా గెలుచుకున్నారని అన్నారు. కొన్ని కారణాల వల్ల వైరా టికెట్ను మదన్లాలకు కేటాయించామని దానికి తోడు రాములు అన్న మదన్ లాల్ గెలుపుకు తప్పకుండా కృషి చేస్తారని నమ్మకం ఉందని రాములన్నను ఎల్లవేళలా గుండెల్లో పెట్టి చూసుకుంటామని అన్నారు. తాను ఎమ్మెల్యే పదవి త్యాగం చేయవలసి వచ్చిన ఇంత హుందంగా పార్టీ కోసం సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి కేటీఆర్ తో పాటు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ ,మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ,జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల మిడ్డే మీల్స్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



వైరా డివిజన్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై జానకి వై ప్రకాష్ ల డిమాండ్.సింగరేణి మండల కేంద్రంలో కారేపల్లి సెంటర్లో గత మూడు మూడు రోజులుగా ఆశ మధ్యాహ్న భోజన వర్కర్ల రిలే నిరాహార దీక్ష శిబిరాలను సందర్శించి వై ప్రకాష్ జానకి మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయల వేతన ఇవ్వాలని పిఎఫ్ ప్రమాద బీమా ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం ఉద్యోగ భద్రత ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారికి రావలసిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరికీ పర్మినెంట్ కార్మికులుగా గుర్తిస్తామని చెప్పి దానిని ఇంతవరకు అమలు చేయకపోగా తిరిగి మరల ఎన్నికలలో గెలిసి గద్దెనగటానికి ప్రజల సమస్యలను కార్మికుల సమస్యలను మరిచిపోయి ప్రచారంలో మునిగిపోయినాడు అని రాష్ట్రంలో ఉన్న కార్మికులందరినీ వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నాడని రాష్ట్రంలో ఉన్న కార్మికులందరూ దీనిని గుర్తించి కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలలో భాగస్వాములై ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిస్తూ వారికి సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలపడం జరిగింది.

## వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ స్పీచ్ కి ఫిదా అయిన మంత్రి కేటీఆర్



వైరా డివిజన్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ,రాష్ట్ర ఐటీ , మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కృషితో గోద్రెజ్ కంపెనీ వారు ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గం కొనిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలో గల అంజనాపురం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఆయిల్పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసినటువంటి రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కి స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి



వారితో కలిసి భూమి పూజ, శిలాఫలకావిష్కరణ అనంతరం జరిగిన మహాసభలో వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ మాట్లాడుతూ ప్రపంచ వేదికలపై తెలంగాణ ఖ్యాతిని చాటిన ధీరుడు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఆశా కిరణం , యువకిశోరం కల్వకుంట్ల తారక రాముడు ని, ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యములో తెలంగాణ ఉద్యమం కొనసాగి 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించి అనతి కాలములోనే తెలంగాణ రూపురేఖలను మార్చి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన చేర్చిన మహానాయకుడు కేసీఆర్ ని కొనియాడారు. సీఎం కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేసి అభివృద్ధిని కొనసాగించారని పిలుపునిచ్చారు .ఈనాడు ఇంత అద్భుతమైన ప్రతిష్టాత్మకమైన ఆయిల్ ఫ్యాక్టరీని వైరా నియోజకవర్గంలో నిర్మించడం ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఎంతో గాను దోహదపడుతుందని, ప్రత్యక్షంగా ,పరోక్షంగా సుమారు 3000 మందికి ఉపాధి కలుగుతుందని ఇటువంటి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కి, కేటీఆర్ కి వైరా నియోజకవర్గ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గోద్రెజ్ కంపెనీ వారికి అన్ని విధాల సహకరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండగా వారి యొక్క స్పీచ్ కి ఆకర్షితులైనటువంటి కేటీఆర్ లేచి వారి దగ్గరకు వచ్చి భుజం మీద చేయి వేసి ఇంకా మాట్లాడవలసిందిగా ప్రోత్సహించటం అందరిని ఎంతగానో సంతోషానికి గురిచేసింది.

## ప్రకాశం జిల్లా కనిగిరిలో ఏసీబీ వలలో చిక్కిన మరో అవినీతి తిమింగలం



కనిగిరి సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: కనిగిరిలో రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా కనిగిరి మండల సర్వేయర్ అల్లం రంగస్వామిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు వంగపాడు కు చెందిన రైతు కాకర్ల వెంకటేశ్వర్లు నుండి లంచం తీసుకుంటుండగా సర్వేర్లు పట్టుకున్న ఏసీబీ అధికారులుతహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ రంగస్వామిని విచారిస్తున్న ఏసీబీ అధికారులు.

## బోనకల్ మండలం లోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు అమలు.

### సత్తుపల్లి బహిరంగ సభలో ప్రకటించిన మంత్రి కేటీఆర్



సత్తుపల్లి సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ మధిర నియోజకవర్గంలో చింతకాని మండలం తరహా బోనకల్ మండలం మొత్తం ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు సత్తుపల్లి సభలో ప్రకటించిన రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆ మేరకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన అధికారుల బృందంతో సర్పంచ్లుతో కలిసి భారత మండపం చేరుకున్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న





ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: మండల పరిషత్ చరిత్ర లో కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం తరపున పాల్గొననున్న మొట్ట మొదటి ఎంపీపీగా నిలిచిన పాలడుగు జ్యోత్స్న,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో అభివృద్ధి లక్ష్యంతో ప్రజా ప్రతినిధుల బృందంతో, సర్పంచులతో కలిసి దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లో జరగనున్న చింతన్ షావీర కార్యక్రమం లో పాల్గొనటానికి సిద్ధమైన ఎంపీపీ, మండల అధికారులు, సర్పంచులు.

## ఆశ వర్కర్స్,మధ్యాహ్నం భోజన కార్మికులు, అంగన్వాడి ఉద్యోగస్తుల సమస్యను పరిష్కరించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం: దుగ్గి కృష్ణ



వైరా డివిజన్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: సింగరేణి మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి సమ్మె చేయిస్తున్న ఆశా, మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మె శిబిరాలను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వజ్జరామారావు, దుగ్గి కృష్ణ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులు, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న కనీస వేతనం,పని భారం, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు, ప్రమాద బీమా వంటి సమస్యలు న్యాయమైనవని ఆ సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నం భోజనం కార్మికుల తో పాటు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలియజేసింది. ఈ సంఘీభావం తెలిపిన వారిలో సిఐటియు నాయకులు శాంతయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దుగ్గిపాపారాణి సోమందుల నాగమణి, అంగన్వాడి యూనియన్ నాయకురాలు తలారి విజయకుమారి, బేబీ ,రాణి ,పద్మ తెలంగాణ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మంగతాయి, నర్సమ్మ,స్వరూప,విక్టోరియా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కమల,కళ్యాణి, కుమారి,సరస్వతి,ఈశ్వరి,గన్నీ,పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

సంపాదకీయం

ఆదివారం 01, అక్టోబరు 2023

## మాట తప్పి మళ్లొస్తున్నారా మోదీ?

అక్టోబర్ 1న పాలమూరుకు రానున్న ప్రధాని వ్యవహార తీరు చూస్తుంటే పాలమూరును కూడా మేమే పూర్తిచేశామని చెప్పుకొంటాడేమోననే అనుమానం కలుగుక మానదు. అయితే ఇక్కడ ఓ విషయాన్ని ప్రస్తావించుకోవాలి. 2014 మహబూబ్‌నగర్ ఎన్నికల ప్రచార సభకు విచ్చేసిన అప్పటి ప్రధాని అభ్యర్థి, ప్రస్తుత దేశ ప్రధాని మోదీ స్వయంగా బహిరంగసభలో అధికారంలోకి వచ్చాక పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మిస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తికావస్తున్నాయి. ఇప్పటి వరకు కూడా మోదీ దానిగురించి మాట్లాడిన దాఖలాల్లేవు. కేంద్రంతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తామని ధైర్యంగా ప్రకటించి పూర్తిచేశారు. అనేకమార్లు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలకు జాతీయహోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం పట్టించుకున్న పరిస్థితి లేదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కేసులు వేస్తే, తెలంగాణ బీజేపీ నాయకులు కనీసం తమ అధిష్ఠానాన్ని జాతీయహోదా ఇవ్వమని కోరకపోవడం గమనార్హం. రాష్ట్ర ఏర్పాటు జరిగేటప్పటికి నాటి యూపీఏ తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. తర్వాత వచ్చిన మోదీ ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. కనీసం విడిపోయిన రాష్ట్రాల మధ్య నీటి పంపకాల కోసం దశాబ్దాల కాలం తీసుకున్నందుకు సిగ్గు పడాలి. రెండు రాష్ట్రాల మధ్య తగువులను రాజకీయంగా వాడుకోజూస్తున్న ఈ రెండు జాతీయ పార్టీలను చూసి ప్రజలు ఏవగించుకుంటున్నారు. పాలమూరు పార్లమెంటుకు ఎంపీ అయినందుకు, పాలమూరు ఎంపీగా రాష్ట్రాన్ని సాధించినందుకు, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినందుకు ఈరోజు కేసీఆర్ పాలమూరు ప్రజల కన్నీళ్లను తుడిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల ఊపిరైన గాలికి, తాగేనీళ్లకు, చేసే భోజనానికి భరోసా ఇచ్చేందుకే వ్యవసాయాన్ని కేసీఆర్ ఇన్ని రూపాల్లో ఆదుకుంటున్నారు. దానిలో భాగమే రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, 100 శాతం పంటల కొనుగోళ్లు, అందుబాటులో సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం. పాలమూరులో మనుష్యులే కాదు, పక్షులు కూడా వలసపోయాయి. పశు సంపద కబేళాలకు తరలిపోయింది. మా ఇసుక నగరం నిర్మాణాలకు పనికొచ్చింది. మా కలప కట్టడాలకు పనికొచ్చింది. మనుషులే కాదు గణేశుడి నిమజ్జనాల కోసం కూడా శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లకు వలసవెళ్లాం. కలే తాగామో, గంజే తాగామో అవి దొరకనప్పుడు కన్నీళ్లే తాగామో ఆ దేవునికెరుక. సారవంతమైన భూములున్నా, చెమట ధారపోసే శక్తి ఉన్నా.. సాగు నీరులేక, వానలు కురవక, పంటలు పండక వలస మార్గమే బతుకు దెరువుకు దిక్కయింది. తలాపున కృష్ణమ్మ పారుతున్నా ఒక ఎకరం పారింది తెలువదు. అన్ని నీళ్లు మమ్మల్ని వెక్కిరించుకుంటూ కిందకే తరలిపోయాయి. ఇదేం అన్యాయమని అడిగితే మీరు పైన ఉన్నారు. మీ ఖర్మ అన్నవారే తప్ప అయ్యో పాపం అన్న నాథుడు లేడు. అపహాస్యాలు, అవహేళనలకు అంతే లేదు. ఇదీ ఉమ్మడి రాష్ట్రంలో వలస పాలకుల నిర్లక్ష్యం, నిరాదరణ, ఇక్కడి నాయకుల బాధ్యతారాహిత్యం, వెన్నెముక లేని తనం మూలంగా పాలమూరు ప్రజల దుస్థితి. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా ఆంధ్రా, హైదరాబాద్ రాష్ట్రం కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కొన్ని ప్రాంతాలు కర్ణాటకకు వెళ్లిపోవడంతో నిజాం రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులు అటకెక్కాయి. పాలమూరు జిల్లాకు జరిగిన అన్యాయం చూసి చలించిన బచావత్ ట్రిబ్యునల్ ఇక్కడ ఏ నాయకుడు కూడా అడగడం లేదు. అయినా ఇక్కడి ప్రజల పరిస్థితిని చూసి తామే స్వయంగా 20 టీఎంసీల నీటిని కేటాయిస్తూ పాలమూరుకు సాగునీరు వచ్చేలా ఒక ప్రాజెక్టు నిర్మించాలని అనుమతి ఇచ్చారు. దీన్నిబట్టి ఇక్కడి నాయకులు ఎంత బాధ్యతారహితంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు. కాలక్రమంలో 50 టీఎంసీల సామర్థ్యంతో జూరాల ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. దాన్ని తొమ్మిది టీఎంసీలకు కుదించి నిర్మిస్తే నేడు దాని సామర్థ్యం 6 టీఎంసీలకు పడిపోయింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ప్రీతిసూధన్ వెళ్తూ వెళ్తూ 'ఈ జిల్లా ప్రజలు చాలా మంచివాళ్లు. ఇక్కడ ఉన్న నాయకులు ఎన్నడూ నా వద్ద ఈ జిల్లా ప్రజల కష్టాలు ప్రస్తావించలేదు' అని చెప్పడం ఇక్కడి నాయకుల తీరుకు, ప్రజల అమాయకత్వానికి ప్రతీక. 1955, డిసెంబర్ 10న భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారతదేశ 3వ ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా 1967లో కుడి, ఎడమ కాలవలోనికి నీరు విడుదలైంది. నాగార్జునసాగర్ నిర్మాణంలో రోజుకు 45 వేల మంది కూలీలు పన్నెండేండ్ల పాటు శ్రమించారు. వారిలో 10 వేల మంది ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయారు. ఆ ప్రజలంతా నల్లగొండ, పాలమూరు బిడ్డలే. 1963 జూలైలో అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేసిన శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం నిర్మాణం క్రస్టుగేట్లతో సహా 1984, డిసెంబరు నాటికి పూర్తయింది. దీని నిర్మాణంలోనూ అనేకమంది పాలమూరు బిడ్డల త్యాగం ఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో నల్లరేగడి భూములున్న 67 గ్రామాలు, 42,203 ఎకరాలు నీట మునిగిపోయాయి. 12 వేల స్వయంపోషక కుటుంబాలు తమ సర్వస్వం కోల్పోయాయి. సకల వనరులున్న గ్రామాలు సర్వస్వం కోల్పోయినా ఏ ఒక్క ప్రభుత్వమూ 60 ఏండ్లలో పట్టించుకోలేదు. రాయలసీమ మీదుగా మద్రాస్ వరకు తెలుగు గంగ పేరుతో, పోతిరెడ్డిపాడు పేరుతో నీళ్లు తీసుకెళ్తే ఒక్కరూ ప్రశ్నించలేదు. 1985లో మెజారిటీ టీడీపీ ఎమ్మెల్యేలు, వైఎస్ హయాంలో మెజారిటీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వాళ్లే అయినా పాలమూరుకు నీళ్ల గురించి మాట్లాడిన దాఖలాలు కనిపించవు. అవమానాలు, అవహేళనలు, వివక్ష, నిరాదరణ భరించి, భరించి 2001లో కేసీఆర్ పిలుపునందుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అడుగులు వేశాం. జోగులాంబ నుంచి రాజోలి వరకు, కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసింది కేసీఆర్. ఆ పాదయాత్రల ఫలితంగానే తెలంగాణ ప్రాజెక్టుల్లో కదలిక వచ్చింది. కానీ, అది కూడా కేవలం ప్రజలను మభ్యపెట్టడం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నుంచి వారి దృష్టిని మళ్లించడం కోసమే తప్పితే ఇక్కడి ప్రజల కష్టాలను తీర్చాలనో, ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్న చిత్తశుద్ధి ఎన్నడూ ఎక్కడా కనిపించదు. 2001లో కేసీఆర్ తెలంగాణ నినాదం ఎత్తుకోగానే చంద్రబాబు ప్రాజెక్టులకు అరకొర నిధులు విదిల్చి ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపనలు మొదలుపెడితే, 2004 ఎన్నికలకు ముందు అధికారం కోసం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు శంకుస్థాపన చేసిన శిలాఫలకాల వద్ద మొక్కలు నాటి అధికారం ఇస్తే జలయజ్ఞం చేపట్టి సాగునీళ్లు తెస్తానని ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు రేపారు. అధికారం చేతికందిన వెంటనే మొక్కుబడిగా తెలంగాణ ప్రాజెక్టులు మొదలుపెట్టి శరవేగంగా రాయలసీమ ప్రాజెక్టులు మూడు షిఫ్టులలో పనిచేయించి పూర్తి చేశాడు.

# దేశానికే అన్నదాత డా.ఎం.ఎస్.స్వామినాథన్



అయితే పంటల ఉత్పత్తుల పంపకంలో ప్రభుత్వాలు తగిన ప్రణాళికను ఆచరించలేదు. ఫలితంగా పౌరులందరికీ "ఆహార భద్రత" విస్తరించలేదు. ఈ విషయాన్ని అంతర్జాతీయ సంస్థ (యు.ఎన్.ఒ) తన ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్.ఎ.ఒ) ద్వారా గుర్తు చేస్తూ వచ్చింది. స్వామినాథన్ వంటి వ్యవసాయ రంగ నిపుణులు కూడా పదే పదే ప్రభుత్వం దృష్టికి తెస్తూనే ఉన్నారు. "సహస్రాబ్ది (మిలీనియం) అభివృద్ధి లక్ష్యాల" ప్రకటన ద్వారా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు "జీరో హంగర్" (ఆకలి లేని దశ) గమ్యాన్ని సూచించారు. పార్లమెంట్ నామినేటెడ్ సభ్యుడిగా కూడా స్వామినాథన్ ప్రభుత్వానికి ఆ విషయాన్ని నివేదించారు. దాని ఫలితంగానే 2013లో భారతదేశ "ఆహార భద్రతా చట్టం" ఆచరణలోకి వచ్చింది. అలాగే ఉపాధి హామీ చట్టం ద్వారా "ఆహారం" హక్కుగా పరిగణించబడింది.

భారతదేశాన్ని "జీరో హంగర్" స్థాయికి చేర్చాలని జీవితాంతం కృషి చేసిన ప్రొ.ఎం.ఎస్.స్వామినాథన్ మొన్న (సెప్టెంబర్ 28) చెన్నైలో మరణించారు. పరిపూర్ణ ప్రయోజనకర జీవితాన్ని గడిపిన ఈ ప్రజా శాస్త్రవేత్తను ముందు తరాలు ఏమాత్రం విస్మరించజాలవు. ఆయన కృషి, శాస్త్రీయ అవగాహన ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రొ.స్వామినాథన్ అనేక పురస్కారాలను, యూనివర్సిటీ డాక్టరేట్లను, అనేక దేశాల వ్యవసాయ అకాడమీల సలహాదారు హోదాను పొందటం ఒక ఎత్తైతే... జాతీయ రైతు కమిషన్ ఛైర్మన్‌గా రైతు వ్యవసాయ రక్షణ లక్ష్యంతో ప్రభుత్వం ముందు పెట్టిన ఐదు నివేదికలు మరో ఎత్తు. అలాగే రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కులపై చేసిన ప్రసంగం విలువైందిగా పరిగణించే స్థాయి మన ప్రభుత్వాలకు వుండాలి! అనేకమంది సామాజిక ఆర్థిక నిపుణుల సలహాల నేపథ్యంతో జాతీయ రైతు కమిషన్ ద్వారా తాను ప్రభుత్వం ముందుంచిన సంస్కరణలు ఆచరణ రూపుదాలుస్తాయని ఆశించారు. 2017లో ప్రొ.స్వామినాథన్ పరిశోధనా సంస్థ 'అఖిల భారత కిసాన్ సభ' ముఖ్య కార్యదర్శి హన్నన్ మొల్లా సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ అభిప్రాయాలను వెల్లడించారు. అనేక సందర్భాల్లో తాను ఆశించిన వ్యవసాయ రంగ మార్పుల్ని, ప్రభుత్వ పాత్రను, కుటుంబ (రైతు) వ్యవసాయ రక్షణ ఆవశ్యకతల్నీ మీడియా ముందు చర్చించారు. అనేక వ్యాసాలు రాశారు, పుస్తకాలు రచించారు. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సహకారంతో అనేక అంతర్జాతీయ చర్చా వేదికలను నిర్వహించి, అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ ప్రణాళికల్ని సూచించారు. తన సంస్థ పరిశోధనా పరిధిని క్రమేణా విస్తరిస్తూ వచ్చారు. తమిళనాడుతో పాటు ఒడిషా, కేరళ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని స్థానిక వ్యవసాయ సమస్యలపై అధ్యయనాలు జరిపారు.

స్వయంపాలన మొదలైన రెండు దశాబ్దాల్లో ఆహార పరంగా స్వయం సమృద్ధి గాడిలో పడటం మొదలైంది. మరో దశాబ్ద ప్రణాళికల వల్ల తిండిగింజల ఉత్పత్తిలో దేశం నిలబడగలిగింది. అలీనోద్యమ వరవడికి చోదకశక్తిగా భారతదేశం రూపొందింది. దీని వెనుక ఆనాటి రాజకీయ నాయకత్వం–జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, సుబ్రమణ్యం–రిచారియా, యం.వి.రావు, గంగాప్రసాదరావు, ప్రధాన్, స్వామినాథన్ వంటి శాస్త్రవేత్తల సహకారంతో రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగాన్ని మార్చగలిగింది. దాన్నే విలియం గాడ్, నార్మన్ బోర్లాగ్ వంటి వారు "హరిత విప్లవం" అన్నారు. గోధుమ, వరి, మొక్కజొన్న, జొన్న వంటి ముఖ్య ఆహార పంటల ఉత్పత్తి దేశాన్ని మలుపు తిప్పింది. స్వామినాథన్‌కు మొదటి "ప్రపంచ ఆహార పురస్కారం" (వరల్డ్ ఫుడ్ ప్రైజ్) వంటివి అందించింది. ఆహార రంగ వివిధ శాఖలు విస్తరించి, దేశ వ్యవసాయ పరిశోధనా రంగాల నిలయంగా మార్చబడింది. 21వ శతాబ్దం నాటికి 300 మిలియన్ టన్నుల తిండిగింజల్ని ఉత్పత్తి చేయించగలిగింది.

అయితే పంటల ఉత్పత్తుల పంపకంలో ప్రభుత్వాలు తగిన ప్రణాళికను ఆచరించలేదు. ఫలితంగా పౌరులందరికీ "ఆహార భద్రత" విస్తరించలేదు. ఈ విషయాన్ని అంతర్జాతీయ సంస్థ (యు.ఎన్.ఒ) తన ఆహార వ్యవసాయ విభాగం (ఎఫ్.ఎ.ఒ) ద్వారా గుర్తు చేస్తూ వచ్చింది. స్వామినాథన్ వంటి వ్యవసాయ రంగ నిపుణులు కూడా పదే పదే ప్రభుత్వం దృష్టికి తెస్తూనే ఉన్నారు. "సహస్రాబ్ది (మిలీనియం) అభివృద్ధి లక్ష్యాల" ప్రకటన ద్వారా భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు "జీరో హంగర్" (ఆకలి లేని దశ) గమ్యాన్ని సూచించారు. పార్లమెంట్ నామినేటెడ్ సభ్యుడిగా కూడా స్వామినాథన్ ప్రభుత్వానికి ఆ విషయాన్ని నివేదించారు. దాని ఫలితంగానే 2013లో భారతదేశ "ఆహార భద్రతా చట్టం" ఆచరణలోకి వచ్చింది. అలాగే ఉపాధి హామీ చట్టం ద్వారా "ఆహారం" హక్కుగా పరిగణించబడింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమైన ప్రభుత్వ నిర్వహణ బాధ్యతగా మార్చబడింది. అయితే పౌష్టికాహార లభ్యత పరంగా భారతదేశం ఇంకా వెనక బడే ఉందని గణాంకాలు సూచిస్తూనే ఉన్నాయి. దేశంలో తగినంతమంది (18 శాతం) ఇంకా ఆహారం అందని స్థాయిలో ఉన్నట్లు తేలింది. కారణాలేమిటనేది చర్చించాల్సిన అంశం.

ఆహార సంక్షోభ పరంగా ప్రపంచ నివేదిక–2022 ప్రకారం, దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు ఆహారం అందనంత దూరంగానే వుంది. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొన్న "కరోనా" దాడి తరువాతి దశలో కూడా ఆకలికి గురౌతున్న వారి సంఖ్య పెరుగుతోందని గణాంకాలు సూచిస్తున్నాయి. దానికి కారణం ప్రపంచాన్ని ఆవహించిన ఆర్థిక సంక్షోభం. ఫలితంగా అందకుండాపోతున్న ఆహార ధరలు, ఉత్పత్తి ఖర్చులు పెరగడం, వాతావరణ సంక్షోభ వరవడి వంటివి ప్రభావితం చేస్తున్నాయి. వీటికి తోడు ఉక్రెయిన్ యుద్ధం, ఆకలి చావుల్ని పెంచింది. ఆహార కొరతను ఎదుర్కొంటున్న జనాభా గణాంకాల ప్రకారం ఆఫ్రికా, ఆసియా దేశాలు ప్రముఖంగా ఉన్నాయి. ఇందులో భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ కూడా ఉండటం గమనంలో ఉంచుకోవాలి.

### స్వామినాథన్ సూచించిన ముఖ్య పరిష్కారాలు

ఆహార భద్రత నిర్వచనం ప్రకారం, ప్రజలందరికీ భౌతికంగా, ఆర్థికంగా తగినంత ప్రమాణంలో పౌష్టికాహారం అందాలి. అంటే పౌరుడు ఆరోగ్యకరంగా, విధి నిర్వహణ పరంగా ప్రయోజనం పొందాలి. ఆహార భద్రత చట్టం చేసిన భారతదేశంలో కూడా ఇది సాధ్యపడలేదనే చెప్పుకోవాలి. సరైన ఆహార లభ్యత ఉన్న దేశంలో పిల్లల పెరుగుదల, స్త్రీల రక్త పుష్టి, పౌరులందరి మానసిక శారీరక దారుఢ్యం సరిగ్గా ఉంటుందని కొన్ని ఐరోపా దేశాల గణాంకాలు సూచిస్తున్నాయి. కాని, భారత్ వంటి దేశాల్లో ఇంకా పిల్లల ఎదుగుదల సరిగ్గా లేక, స్త్రీల రక్తహీనత బయటపడుతూనే ఉన్నదని తేలింది. అదేవిధంగా పౌష్టికాహార లోపాలు పెరిగి ఊబకాయుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఈ వరవడి 2030 నాటికి మన దేశ జనాభాలో ఆరోగ్య సమస్యల వలయంలో చిక్కుకునే వారి సంఖ్య పెరుగుతుందని అర్థమౌతున్నది. దీని వెనుక, ఆర్థికపరమైన అంతరాలు, లింగపరమైన అసమానతలు, పట్టణ, పల్లె జీవన విధానాల్లో రూపొందిన తేడాలు, పాలనా రంగ వైఫల్యాలు ముఖ్యమైనవని తెలుస్తున్నది. అందుకే...

1. ఆహార అభద్రతా వలయంలో చిక్కుకొన్న వర్గాల్ని స్పష్టంగా గుర్తించాలి.
2. ఆ ప్రజల సాంప్రదాయ అలవాట్లకు తగిన పౌష్టికాహారాన్ని అందించగల పథకాల్ని ప్రభుత్వం అమలు పరచాలి.
3. పౌష్టికాహార మూల పదార్థాలైన మాంసకృతులు, కొవ్వు, ఖనిజ లవణాలున్న వాటిని తగిన స్థాయిలో అందించే ప్రణాళికలకు ప్రాముఖ్యతనివ్వాలి. 4. అధికార వికేంద్రీకరణ లక్ష్యంగా, స్థానిక సంస్థల పాత్రను పెంచాలి. ఆహార పంపిణీ వ్యవస్థ బలపడాలి. 5. ఆరగించిన ఆహారం శరీరానికి వంటబట్టే పరిసరాలను పౌరులకు కల్పించాలి. ముఖ్యంగా మలినాలు లేని నీళ్లు అందుబాటులోకి తేవాలి. విష వాయువులు విస్తరించని పరిసరాలు కల్పించబడాలి. 6. వీధి బండ్లలో విక్రయించే ఆహార పదార్థాల ప్రమాణాలపై నిరంతర నియంత్రణా వ్యవస్థల ద్వారా నిఘా ఉంచాలి. 7. పౌష్టికాహార లభ్యత లక్ష్యాన్ని అందుకొన్న ప్రభుత్వాలకే ప్రపంచ ద్రవ్య సహకార సంస్థలు ఆర్థిక సహాయం అందించాలి. 8. ఆహార ధరల హెచ్చుతగ్గులకు కీలకమైన "మార్కెట్ వ్యవస్థను" అదుపులో ఉంచాలి. 9. ఆహార ఉత్పాదనకు (ఉదాహరణకు వ్యవసాయం ద్వారా వచ్చే ఉత్పత్తులు) కావాల్సిన ఉపకరణాల్ని అందుబాటు ధరల్లో లభింపజేయడం ముఖ్య బాధ్యతగా భావించాలి. 10. పౌర సమాజాన్ని ఆహార భద్రతలో ఉంచగల విద్య, విస్తరణ సంస్థల్ని పున:నిర్మించటం తక్షణ కర్తవ్యంగా గుర్తించాలి. ''జీరో హంగర్'' నినాదంతోనూ, ''ఆహార భద్రత చట్టం"తోనూ పౌరుల్ని మభ్యపెట్టే ధోరణి విడనాడి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపచేయాలి. ఆధునిక సాంకేతికాల సహకారంతో "ఫుడ్ ఫోర్టిఫికేషన్" (పౌష్టికాహార రూపకల్పన) చేసి అందరికీ అందుబాటులోకి తేవాలి. కేవలం ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ అనే నినాదాలతో సమస్య పరిష్కారం కాదు. అవు ద్వారా లభించే ప్రయోజనాన్ని అతిగా పరిగణించి మిగిలిన పాడి, మాంస జంతువులను అలక్ష్యం చేసే పరిస్థితి ఉండకూడదు.

స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడని ఎవరైనా సంబోధిస్తే... తాను కేవలం ముగ్గురు ప్రయోజకులైన అమ్మాయిలకు తండ్రిని మాత్రమేనని నవ్వేవారు. పరిశోధనా సంస్థలోని యువ శాస్త్రవేత్తల స్ఫూర్తిని, శాస్త్రీయ అవగాహనను పెంచే నిమిత్తం తరుచుగా సెమినార్లను నిర్వహించేవారు. హరిత విప్లవం పేరుతో జరుగుతున్న వనరుల పతనాన్ని పదే పదే గుర్తుచేసేవారు. తాను 1968 సైన్స్ కాంగ్రెస్ నుండి ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి, పౌరుల దృష్టికి తెస్తున్నట్లు వివరించేవారు. అయినా ప్రకృతి వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు ప్రచారకులు కొందరు స్వామినాథన్ సాంకేతికాల వరవడి నష్టం చేసిందన్నారు. అలానే కృత్రిమ జన్యుమార్పిడి విత్తనాల విషయంలో స్వామినాథన్ మాన్సెంటో వంటి కంపెనీల పాత్రను ఎత్తిచూపలేదన్నారు. కాని నియంత్రణ, నిఘా పాత్రల్ని ప్రభుత్వాలు నిర్వహించాలని స్వామినాథన్ తరచుగా చెప్పేవారు. అలాగే కొత్త సాంకేతికాల్ని పదే పదే పరిశీలించకుండా, బేరీజు వేసుకోకుండా వ్యవసాయంలో ప్రవేశపెట్టడం అనర్థమని చెప్పేవారు. వ్యవసాయాన్ని దేశ స్వావలంబనకు పునాదిగా (ఆహార రంగం) మార్చిన ముఖ్య శాస్త్రవేత్త స్వామినాథన్. వ్యవసాయ రంగ ఉద్ధరణలో మత్స్య, కోడి, గొర్రెల పెంపకాల్ని విస్తరింపచేయాలి. వాటి ఉత్పత్తిదారులకు అనుకూల సహకారాన్ని అందించాలి. 2017–2021 భారతదేశ రైతు ఉద్యమాలు దేశ ఆహార భద్రతకు మేల్కొలుపుగా భావించి ఆహార ఉత్పత్తిదారుల, వినియోగదారుల మధ్య సమన్వయం కల్పించాలి. అప్పుడే ''ఆహార హక్కు'' చట్టానికి అర్థముంటుంది. ప్రొ.స్వామినాథన్ కృషికి సార్థకత, నిజమైన నివాళి అవుతుంది.

## గుండే తడిమితే గుర్తుకొస్తావు..

గుండే తడిమితే గుర్తుకొస్తావు..

కనిపించనంత దూరంగ ఉన్నా,

నీ జ్ఞాపకం మిగిలుందిలే

వెచ్చగా నా గుండేపై

నువు తాకినా గురుతుంది లే

నువు రాసిన లేఖలో అక్షారాలని,

ముద్దడితే మత్తుందిలే

నీ ఉహల్లో నన్నుండని...

నీ జ్ఞపకాలలొ బ్రతికుండనీ

నువు నడచిన దారుల్లొ నేను ఒంటరినా,

నువు తాకిన నేలను నే ముద్దాడనా,




నీ ఉహల్లో నన్నుండని...

నీ జ్ఞపకాలలొ బ్రతికుండనీ

# వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మంచాల్ మండలంలో సమావేశం జరిగింది అనంతరం ఛలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం సుమారు 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని వీరిలో 5.16లక్షల మందికే పెన్షన్లు వస్తున్నాయని అన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలి. 2016 %ాణ% చట్టం సెక్షన్ 79 ప్రకారం వికలాంగుల కమిషన్ ఏర్పాటు చేసి, ఛైర్మెన్, సభ్యులను నియమించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న 4016 నుండి 10,000లకు పెన్షన్ పెంచాలి. పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి. ఆసరా పెన్షన్లకు ఆదాయపరిమితి విధించే జీవో నెంబర్ 17 రద్దు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలి. రాజస్థాన్ రాష్ట్రంలో మాదిరిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలి. ప్రతి వికలాంగుల కుటుంబనికి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. వైకల్య ధ్రువీకరణ పత్రం కలిగిన వికలాంగులకు ఆర్టీసీ మరియు రైల్వేలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. 40 శాతం వైకల్యం కలిగిన వారందరికీ బస్పాసులు ఇవ్వాలి. ఉద్యోగ నియామకల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలి. దళిత బంధు పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలి. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల్లో ఐదు శాతం వికలాంగుల కేటాయించాలి. 2016 చట్టం పేర్కొన్న విధంగా సాధారణ లబ్ధిలో 25% అదనంగా వికలాంగులకు అన్ని ప్రభుత్వ పథకాలలో చెల్లించాలిడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకంలో ఐదు శాతం కేటాయించాలి. వివాహం కాని వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రత్యేక టీచర్లను నియమించాలి. బదిరులు, అంధులు, శారీరక వికలాంగుల కోసం గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి. విద్యా ఉపాధి కోసం ప్రత్యేక పాలసీ ప్రకటించాలి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటిజం , వినికిడి పరీక్షలు, మానసిక వైకల్యం కలిగిన పిల్లల కోసం ప్రత్యేక థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి .ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆడియాలజిస్టులను నియమించాలి. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు 25 వేల ప్రత్యేక చెల్లించాలి. వికలాంగులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి . తల సేమియా, సికిల్ సెల్, హీమోఫిలియా వ్యాధి కలిగిన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేయాలి. వికలాంగుల వివాహ ప్రోత్సాహకం 2.50 లక్షలకు పెంచాలి. ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే 5 లక్షల రూపాయల ప్రోత్సాహకం ఇవ్వాలి. వికలాంగుల్లోని క్రీడాకారులను గుర్తించి వసతితో కూడిన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వికలాంగుల క్రీడల కోసం 500 కోట్లు కేటాయించాలి. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 2016ను పటిష్టంగా అమలు చేయాలి. మానసిక వికలాంగుల కోసం ప్రభుత్వమే ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలి. నైపుణ్యం కలిగిన వికలాంగులకు జిల్లా కేంద్రాల్లో వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ప్రతి నియోజకవర్గస్థాయిలో వికలాంగుల కోసం స్పెషల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ్య కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ జిల్లా నాయకులు బస్సు పాండురంగారెడ్డి, మంచాల్ మండలం కార్యదర్శి బాలరాజు, మండల అధ్యక్షుడు గడ్డం పాపి రెడ్డి, మండల నాయకులు బుచ్చి రెడ్డి, మహిపాల్, కోమురయ్య అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## యన్నబోయిన కుటుంబాన్ని పరామర్శించిన సిఎల్పీ నేత భట్టి



బోనకల్ , సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: మండలంలో మధిర శాసనసభ్యులు సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క శనివారం పర్యటించారు. జానకిపురం గ్రామ మాజీ సర్పంచ్ యన్నబోయిన నరసింహారావు ఇటీవలే గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లెపోగు రామారావు భార్య ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, తిరుపతిరావు,పిట్టల నాగేశ్వరరావు,కర్లకుంట జయరాజ్, గోగుల కృష్ణ, షేక్ జానీ,యువజన కాంగ్రెస్ నాయకులు భద్రు,సేవాదల్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో రుణాలు చెల్లిస్తాం: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చిన్న గంట రాజశేఖర్ రెడ్డి




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 30 ఈరోజు ప్రతినిధి: ఇబ్రహీంపట్నం:మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధ వార్షిక నివేదిక 2022-23 సర్వసభ్య సమావేశం సీఈవో పి లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చిన్నగంట రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ సొసైటీ బ్యాంకు రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని,పంట రుణాలనే కాకుండా వివిధ రకాలైన బంగారం ఇంకా రైతులకు అనేక ఆర్థిక వెసులుబాట్లు కల్పిస్తున్నామని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి రైతు పాలుపంచుకోవాలని ఇతర బ్యాంకుల్లో కాకుండా తమ బ్యాంకు లోనే ఫిక్సిడ్ డిపాజిట్లు చేసి అధిక వడ్డీలను పొందాలని రైతులకు సూచించారు. పంట రుణాలు, దీర్ఘకాలిక ఋణాలు రైతులు సకాలంలో చెల్లించి తిరిగి ఎక్కువ మొత్తంలో రుణాలు పొందాలని బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. దిరకాలిక అప్పులు వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు వేముల లక్ష్మణరావు, సర్పంచ్ చెరుకూరి అండాలు గిరి,ఎంపీటీసీ మంగ రవీందర్ పిఎసిఎస్ డైరెక్టర్లు కామెడీ శేఖర్ రెడ్డి, కోమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,ఎరుకలి బాలయ్య,గోరెడ్డి భారతమ్మ,కొమ్మిడి జగన్ రెడ్డి,సింగు ప్రభాకర్ రెడ్డి,కొమ్మిడి నర్సింహారెడ్డి,కనకాల మల్లేష్,మాచర్ల రాములు,లక్కమల్ల యాదమ్మ,భర్తల లక్ష్మయ్య అకౌంటెంట్ యు నరసింహ ,పిఎసిఎస్ సిబ్బంది ఏం రవి,ఈట మంగా,రైతులు,ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలకు అన్ని రంగాల్లో సమానవకాశం కల్పించాలి: ఐద్వా



మధిర సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు సిఐటియుఆధ్వర్యంలో అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజన కార్మికులకు సంఘీభావం. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు బగ్గవేటి సరళ, అఫ్రోచ్ అమ్మిన బేగం.. స్త్రీలకు అన్ని రంగాల్లో సమానవకాశం కల్పించినప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు బగ్గవేటి సరళ, అఫ్రోచ్ అమ్మిన బేగం తెలిపారు. మధిరలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ లో పిలుపులో భాగంగా అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికుల నిరవధిక సమ్మె జరుగుతుంది. ఈ ఈ సమ్మెకు ఐద్వా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో స్త్రీలను ప్రతిరంగంలో చిన్నచూపు చూస్తున్నారని, ప్రతి రంగంలోని కూడా స్త్రీని అణిచివేయబడుతుందని, స్త్రీలకు శ్రమకు తగిన వేతనం అందించటం లేదని తెలిపారు. నేడు సమాజంలో పురుషులకు దీటుగా స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, అయినా కానీ అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు సుప్రీంకోర్టు ప్రకటించిన కనీస వేతనం చెల్లించడంలో ఈ ప్రభుత్వాలు వైఫల్యం చెందినయన్నారు. నేడు సృష్టికి మూలం స్త్రీ అయినా స్త్రీలు మాత్రం బానిసగా చూస్తున్నారని, స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్న ఈ ప్రభుత్వాలు పట్టి పట్టనట్టుగా ఉంటున్నాయి అన్నారు. స్త్రీలకు ఉద్యోగాల్లోనూ, ప్రజా ప్రతినిధి వ్యవస్థలోనూ ఎక్కువ అవకాశాలు కల్పించినప్పుడు మాత్రమే స్త్రీ అభివృద్ధి చెందుతుందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం 33% మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసినా కానీ దాన్ని వెంటనే అమలుపరిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు అందరూ ఎక్కువగా మహిళలే ఉన్నారని, వారి శ్రమ దోపిడీ చేయవద్దని వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో వారికి అండగా ప్రత్యక్ష కార్యచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి పద్మ నాయకులు మండవ ఫణీంద్ర కుమారి, ఫాతిమా బేగం అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు చావా పద్మ, అన్నం వరలక్ష్మి, విజయలక్ష్మి, ఆశవర్కర్ సృజన, లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికులు కృష్ణకుమారి, రమాదేవి,చిన్ని, ధనలక్ష్మి, అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## మీ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ

**ఆశా కార్యకర్తలకు, మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలిపిన సిఎల్పీ నేత బట్టి**





బోనకల్, సెప్టెంబర్ 30ఈరోజు ప్రతినిధి: మండల కేంద్రంలో ఆశాలు చేస్తున్న నిరవదిక సమ్మెకు శనివారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వారికి సంఘీభావం తెలియజేశారు. అదేవిధంగా తాహాసిల్దార్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలిపారు. వారి సమస్యలనూ భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతు ప్రభుత్వం కార్మిక చట్టం ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, అదేవిధంగా ఆశలు కార్యకర్తలు,మధ్యాహ్నం భోజన కార్మికులు తన దృష్టి కి తీసుకువచ్చిన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వారికి తగు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జానకిపురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, తిరుపతిరావు,పిట్టల నాగేశ్వరరావు,కర్లకుంట జయరాజ్, గోగుల కృష్ణ, షేక్ జానీ,యువజన కాంగ్రెస్ నాయకులు భద్రు,సేవాదల్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఇఓ ప్రభాకర్ సేవలు అభినందనీయం: ఎంపీడీఓ సిలార్ సాహెబ్



మధిర రూరల్ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: మండల విద్యాశాఖ అధికారిగా వై ప్రభాకర్ 10 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల సీఆర్పీలు బృందం శనివారం ఉదయం స్థానిక మండలవనరుల కేంద్రం నందు ఘనసన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా రెండు మండలాల్లోని సుమారు 400 మంది ఉపాధ్యాయులకు ఎటువంటి లోటుపాటు జరగకుండా నిరంతరం సేవలు అందిస్తున్న వై ప్రభాకర్ మండల స్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ముఖ్యంగా 2 మండలాలలోని ప్రజా ప్రతినిధులను సైతం మెప్పిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్న ఎమ్ఇఓ ప్రభాకర్ అభినందనీయులు అని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ ఈ సందర్భంగా వై ప్రభాకర్ మాట్లాడుతూ రెండు మండలాలలోని ఉపాధ్యాయుల సహకారంతోనే నిర్విఘ్నంగా విద్యావ్యవస్థ నడుస్తుందని తెలిపారు. ముఖ్యంగా వివిధ రకాల ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికీ అందరూ చక్కని సమన్వయంతో అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, , ఎం ఆర్ సి సిబ్బంది సహకారంతో మధిర మండల విద్యాశాఖను జిల్లాస్థాయిలో ముందుంచడానికి చేయూత అందించారని వారి సహకారం మరువలేమని పేర్కొన్నారు. పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాస్థాయి ఉత్తమ ఫలితాలు మదిర మండలంలో రావడం మధిర మండల ఉపాధ్యాయుల నిర్విరామ కృషి వలననే సాధ్యం అని అభినందించారు. అనంతరం మండలంలోని నాలుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల చేత ఎంపీడీవో గారి సమక్షంలో ప్రభాకర్ గారికి ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ విజయశ్రీ, మురళి మనోహర్, చెరుపల్లి శ్రీహరి గార్లతో పాటు ఉపాధ్యాయులు సాయికృష్ణ, మేడపల్లి శ్రీనివాసరావు, రామకృష్ణసి ఆర్ పి లు పి బాబురావు, సి హెచ్ ప్రభాకర్, జయాకర్, బి నాగేశ్వరావు, ఎన్ స్వరూప,ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ రాంబాబు, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి కి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రకటించాలి

**టి వి జె ఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్**



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 30, ఈరోజు ప్రతినిధి: చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రకటించాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మందమర్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మందమర్రి మండలానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడం వలన విద్యార్థులు దూరం వెళ్ళ లేక ఆర్థిక భారంతో చదువులు మధ్యలోనే ఆపి వేస్తున్నారని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజులు కట్టలేక అర్ధాంతరంగా చదువులు మానేసి ఎందరో విద్యార్థులు నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పేద మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మందమర్రి మండలానికి వస్తున్న సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించి వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ల ను విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు తాతా శశిధర్ ధనుంజయ్ కొల్లా శ్రీనివాసరావు ధర్మపత్ని పద్మావతి, సిరి వేరు రాజ్యలక్ష్మి వారి కుమారులు- కోడళ్ళు రవికుమార్ ధర్మపత్ని లక్ష్మి శ్రీమాన్ శైలేష్ కుమార్ ధర్మపత్ని శిరీష వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ శనివారం నాడు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, కొల్ల శ్రీనివాసరావు తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలు

**జిల్లా అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృశ్య, ప్రశాంతతను పొందించేందుకు సెప్టెంబర్ 30 నుండి,అక్టోబర్ 30వ తేదీ వరకు జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు, జరుపరాదన్నారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, జెండా కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు పురిగొల్పే ఇలాంటి ఆయుధాలను వాడ రాదన్నారు. ప్రజలకు ఇబ్బంది చిరాకు కలిగించేందుకు దారి తీసే పబ్లిక్ మీటింగ్ల వంటివి, లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధం. ఈ నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని అడిషనల్ ఎస్పీ పేర్కొన్నారు.

## పెరిగిన మెస్ చార్జీలను అమలు చేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్**



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: పెరిగిన మెస్ ఛార్జీలను వెంటనే అమలు చేయాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాభీమేష్ మాట్లాడుతూసంక్షేమ హాస్టల్ విద్యార్థుల పైన రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఎంతో గొప్పగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంతవరకు దానిని అమలు చేయడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు. సంక్షేమ హాస్టల్లో పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్నారని, కనీసం వాళ్లకు పౌష్టిక ఆహారం పెట్టాలన్న ఇంగిత జ్ఞానం ప్రభుత్వానికి లేదన్నారు. సొంత భవనాలు లేక విద్యార్థులు అరకొర వసతులతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా మొత్తంగా బాలుర కళాశాల హాస్టళ్లు రెండు మాత్రమే ఉన్నాయని, అవి కూడా అరకొర వసతులతోనే కొనసాగుతున్న పరిస్థితి ఉందన్నాడు. నాయకులకు ఎలక్షన్స్ పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుల పైన ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు, స్పందించి సంక్షేమ హాస్టల్లో సందర్శించకపోతే రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామన్నారు. వెంటనే విరిగిన మెస్ చార్జీలు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షుడు ఎస్.కె జాఫర్, సాయి కుమార్, సభ్యులు రామ్ చందర్, అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

## "జీవో 342 ప్రకారం దళితులకు" వంద యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి"

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో రెబ్బెన సబ్ ఇంజనీర్ కు వినతి**

ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం జీవో 342 ప్రకారంగా దళిత కుటుంబాలకు101 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని రెబ్బెన లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ ఆధ్వర్యంలో నాయకులు సబ్ ఇంజనీర్ శిరీష కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ధనికులకు, పెట్టుబడిదారులకు, ఉద్యోగులకు, భూస్వాములకు,వారి వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ అందిస్తున్నారని, ఇల్లు లేని, భూమిలేని, నిరుపేదలైన దళిత కుటుంబాలకు మాత్రం101 యూనిట్ల విద్యుత్తు అందించడం లేదన్నారు. వెంటనే దళిత కుటుంబాలకు జీవో 342 ప్రకారం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం కులం సర్టిఫికెట్లు అందజేయలేదని ఆ సాకుతో విద్యుత్ సబ్సిడీ ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వం ఆన్లైన్ డేటా ప్రకారం గా దళిత కుటుంబాల లిస్టు ఉన్నదని నిరుపేదలైన ప్రతి దళిత కుటుంబానికి ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు బాలాజీ, గజానంద్, మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నిబంధన విరుద్ధంగా నడుస్తున్న ఐటిఐ కాలేజీల పై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల టౌన్, సెప్టెం బర్ 30, ఈరోజు ప్రతినిధి: ప్రభుత్వ నిబంధన విరుద్ధం గా నడుస్తున్న ఐటిఐ కాలే జీల పై చర్యలు తీసుకో వాలని జాతీయ విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ అన్నారు. శనివారం స్థానిక ఐ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలలో ఎలాంటి మౌలిక వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఐటిఐ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి రమేష్ చరణ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి యజ్ఞం చేస్తున్న బిఆర్ఎస్ ను ఆశీర్వదించండి



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: అభివృద్ధి యాజ్ఞ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపెల్లి ఎంపీ వెంకటేష్ నేత, మంచిర్యాల శాసనసభ్యులు దివాకర్ రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న తర్వాత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు. 2014 కు పూర్వం తెలంగాణ రాష్ట్రాన్ని , నేడు అభివృద్ధి చెందిన తెలంగాణ ను పరిశీలించాలని అన్నారు. ఓర్వలేక కొందరు బిఆర్ ఎస్ పై అబండాలు వేస్తారని, వాటిని ప్రజలు పట్టించుకోవద్దని అన్నారు. ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ అభివృద్ధిని, సంక్షేమాన్ని కొనసాగించేందుకు టిఆర్ఎస్ ను గెలిపించుకోవాలని కోరారు.

**312.96 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతులమీదుగా అక్టోబర్ 1న మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో 312కోట్ల 96 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ తెలిపారు. తొలిసారిగా మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో మంత్రి పర్యటించనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. రోడ్ షో కార్యక్రమాలలో స్థానిక ప్రజలు మాత్రమే పాల్గొనాలని, బహిరంగ సభ కు జిల్లాలో ని అన్ని మండలాల ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీలో 50 కోట్ల రూపాయలతో మందమర్రి మండలం శంకరపల్లి వద్ద నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. 40 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో 13 వేల గృహాలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ (అర్బన్) ప్రారంభోత్సవం , 29.68 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 25 కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ. మున్సిపల్ శాఖ నుండి మంజూరైన 20 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ. రామకృష్ణాపూర్ - మందమర్రి పట్టణాల మధ్యలో కాళీ నగర్ వద్ద 8 కోట్ల రూపాయలతో పాలవాగుపై నిర్మించే వంతెనకు భూమి పూజ. 3.30 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం. 2 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన సమ్మక్క - సారలమ్మ మహిళా భవన్ ప్రారంభోత్సవం. 1 కోటి రూపాయలతో నిర్మించిన "కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం" ప్రారంభోత్సవం. 1.54 కోట్ల రూపాయలతో నిర్మించే 2 చెక్ డ్యామ్స్ కు శంకుస్థాపన. 5 లక్షల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ మైదానం ప్రారంభోత్సవం. 22.90 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో తుది దశకు చేరుకున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పరిశీలన, అనంతరం మందమర్రి పట్టణంలో నిర్వహించనున్న రోడ్ షోలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 25 కోట్ల ప్రత్యేక నిధులు, 15 కోట్ల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మొత్తంగా 40 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, 15.16 కోట్ల రూపాయలతో రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్మించిన 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 50 కోట్ల రూపాయలతో గాంధారి వనం వద్ద 250 ఎకరాల్లో నిర్మించే కె.సి.ఆర్. అర్బన్ పార్క్ పనులకు భూమి పూజ, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జి . ఓ. 76 లో భాగంగా 7వ విడత సింగరేణి ఇండ్ల పట్టాల పంపిణీ అనంతరం బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు.

## సొంత డబ్బులతో సొసైటీ భవనం నిర్మాణం: పి ఎస్ ఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి



చేవెళ్ళ సెప్టెంబర్ 30 ఈరోజు ప్రతినిధి: చేవెళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం శిథిలావస్థలో చేరింది. తనకు రాజకీయ జీవితం ఇచ్చిన కోపరేటివ్ సొసైటీ భవనం దుస్థితి చూసి పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి తన హృదయం చలించి సేవా దృక్పథంతో సొంత డబ్బు 30లక్షలతో నూతన భవన నిర్మాణం పూనుకున్నారు. ఈ సందర్భంగ శనివారం సొసైటీ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పచ్చి బూటకమన్నారు. సొసైటీలో మొత్తం 590 మంది రైతుల అందులో కేవలం 404 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. ఇంకా 186 మంది రైతులకుఎలాంటి రుణమాఫీ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హంగు ఆర్భాటంతో రైతు రుణమాఫీని ప్రకటించి రైతులను మోసం చేసిందన్నారు. కెసిఆర్ చెప్పిన రుణమాఫీ పచ్చి బూటకమన్నారు. ఋణ మాపి ప్రకటన ప్రభుత్వానిది ప్రచార ఆర్భాటమే తప్ప రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధులను ఆశించకుండా తనకు రాజకీయ జీవితం కల్పించిన సొసైటీ భవనం శిథిలావస్థలో చూసి తన సొంత డబ్బుతో 30 లక్షల వ్యాయంతో నూతన భవనాన్ని నిర్మిస్తానన్నారు. చలించిపోయానన్నారు. రైతుల కోసం సొసైటీ భవన నిర్మాణం చేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిలుకూరి వెంకటేశం, పిఏసిఎస్ డైరెక్టర్ పాటి దామోదర్ రెడ్డి, వార్డు మెంబర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**జిల్లా కేంద్రంలో రూ. 1 కోటి వ్యయంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు**

**అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాలు, గృహ లక్ష్మిలో ఇండ్లు**

**ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 30, ఈరోజు ప్రతినిధి: జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో 1 కోటి రూపాయల వ్యయంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం ఆమోదం మేరకు ముందుకు వెళుతున్నామని తెలిపారు. సొసైటీ పేరిట ఖమ్మం, వరంగల్, హుజురాబాద్ జిల్లాలో ఇచ్చిన విధంగా ఎక్కడా ఇబ్బంది లేకుండా మొదటి అడుగు వేస్తున్నామని తెలిపారు. మండల స్థాయి విలేకరులు ఆయా మండలాలలో తహశీల్దార్ల సమన్వయంతో స్థల ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ కు పంపించాలని, వీటిని సి.సి.ఎల్.ఎ, పంపించడం జరుగుతుందని తెలిపారు. అక్కడి నుండి అధికారికంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిత్యం వార్తలతో సతమతమయ్యే జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని, మారుమూల ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను తెరపైకి తీసుకువచ్చిన పరిష్కారం దిశగా అడుగు వేయడంలో అధికార యంత్రాంగానికి ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం ఉదయం నుండి రాత్రి వరకు వారి పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యల వివరాలు సేకరించి ప్రజలకు చేరవేయడంలో అహర్నిశలు కృషి చేస్తారని, ఇలాంటి జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటు, ఇండ్ల స్థలాల కేటాయింపు కార్యక్రమాన్ని చేపట్టడం. సంతోషంగా ఉందని, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత గల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి వై. సంపత్కుమార్, సంబంధిత అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళల వాటా ప్రకటించాలని నిరసన దీక్ష



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 30, ఈరోజు ప్రతినిధి: బీసీ మహిళల వాటా ప్రకటించాలని సోమవారం రోజున ఎ సి సి లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రత్యేక సమావేశాలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నం మహిళా రిజర్వేషన్ బిల్లు బీసీ మహిళల వాటా ప్రకటించక ముందే రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం అంటే మహిళ లోకాన్ని మభ్యపెట్టడమే అని అన్నారు. సబ్ కోటా ప్రకటించక ముందే రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి రెడ్డి స్థానంలో రెడ్డమ్మ దొరల స్థానంలో దొరసానమ్మ లు చట్టసభల్లో అడుగు పెడతారు తప్ప ఈ దేశంలో ఉన్న సగం మహిళలకు బిసి ఎస్ సి ఎస్ టి మహిళలకు జరిగే ఉపయోగం ఏమీ లేదు బిల్లు ప్రవేశపెట్టేముందే ఈ బిల్లుపై విధివిధానాలు ప్రకటించక ముందే మహిళా జనగణన చేపట్టాకముందే హడావిడిగా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం అంటే కేవలం బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాలన్న కుటీల ప్రయత్నంలో భాగమే తప్ప ఈ దేశంలో సగభాగమున్న మహిళలకు ఈ బిల్లు ద్వారా న్యాయం జరుగుతుందన్న ఆశ ఏమాత్రం లేదు ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ 33 శాతం లో బీసీ మహిళలకు 20 శాతం బీసీ సబ్ కోట ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరసన దీక్ష కార్యక్రమాన్ని సమాజంలో ఉన్నటువంటి అన్ని వర్గాలు సంఘీభావం ప్రకటించి జయప్రదం చేయాలని బీసీ సంఘాలుగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి బోడెంకి మహేష్ తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోతే రాజలింగు బీసీ నాయకులు పుట్ట బత్తుల శ్రీనివాస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజు కొనసాగిన అంగన్వాడి ఉద్యోగుల ధర్నా

**కలెక్టరేట్ ఎదుట"పొర్లు దండాలు పెట్టి నిరసన"**



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30 , ఈరోజు ప్రతినిధి: అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో 20 రోజులుగా కలెక్టరేట్ ఎదుట నిరసన సమ్మె చేపడుతున్నారు. శనివారం అంగన్వాడి ఉద్యోగులు "పొర్లు దండాలు" పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వనిత, అంబికా, సూర్య మణి, శోభ, వరలక్ష్మి,, మంజుల,ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ‘వాహనమిత్ర’కు మహిళల తరలింపు ఎందుకు ?

**షీ ఆటో (మహిళా) డ్రైవర్స్ ఎంత మంది కి ఇచ్చారు?**

**ప్రతిపక్షాలను నిర్బంధించి పరదాల మాటున ముఖ్యమంత్రి పర్యటనా..**

**ఏడాదికి రూ.10వేలు ఇచ్చి జరిమానాల పేరుతో వేలకు వేలు దోచుకుంటారా?**

**సీఎం జగన్ అధికార దుర్వినియోగానికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు**

**సీఎం పర్యటన వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్ప నియోజకవర్గానికి ఒరిగిందేమిటీ?**

**సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు**




ఈరోజు ప్రతినిధి: విజయవాడ : వాహనమిత్ర పేరుతో ప్రభుత్వం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా అడుగడునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక వన్‌టౌన్ లెనిన్ భవన్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనమిత్ర పథకానికి అర్హుల్కైన డ్రైవర్లు, షీ ఆటోల మహిళా డ్రైవర్లకు బదులుగా డ్వాక్రా మహిళలను వారం రోజులుగా బెదిరింపులకు గురిచేసి పెద్ద ఎత్తున తరలించారని మండిపడ్డారు. కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి సుమారు 400 ఆర్టీసీ బస్సులు, పెద్ద సంఖ్యలో స్కూళ్ల బస్సుల్లో మహిళలను బలవంతంగా తరలించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాహనమిత్ర పథకానికి అర్హుల్కైన వారిని పిలిచి సభ పెట్టుకుంటే తప్పులేదని, వారికి సంక్షేమ పథకాల రూపంలో సాయం చేయడాన్ని ఎవరూ తప్పు పట్టడం లేదని చెప్పారు. అయితే, పశ్చిమ నియోజకవర్గంలో సభా ప్రాంగణానికి నలువైపులా ప్రజలపై ఆంక్షలు విధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్ష నాయకులను తమ ఇళ్లలోనే నిర్బంధించి, ప్రజలు సైతం బయట తిరగకుండా ఆంక్షలు విధించి పరదాల మాటున ముఖ్యమంత్రి వచ్చి వెళ్లడం సిగ్గుచేటన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రజల మధ్య స్వేచ్ఛగా తిరిగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి... నేడు ముఖ్యమంత్రిగా పరదాల మాటను పర్యటించడం దౌర్భాగ్యమన్నారు. వాహనమిత్ర పేరుతో ఏడాదికి రూ.10వేలు ఇచ్చి మళ్లీ పోలీసులు, ఆర్టీఏ ద్వారా జరిమానాల రూపంలో అంతకు నాలుగైదు రెట్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు అనేక అవస్థలు మినహా ప్రత్యేకంగా ఒరిగిందేమిటో స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పాలని ప్రశ్నించారు. అధికారులు కూడా ప్రభుత్వం చెప్పినట్లు అడ్డగోలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలను నిలువునా మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోటేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య లు పాల్గొన్నారు

## పవన్ ‘వారాహి’ యాత్రకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నాం: బాలకృష్ణ



నంద్యాల:ఈరోజు ప్రతినిధి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన ‘వారాహి’ యాత్రకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నట్లు హిందూపురం ఎమ్మెల్యే, తెదేపా నేత నందమూరి బాలకృష్ణ వెల్లడించారు..కేసులకు తాము భయపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు. తెదేపా అధినేత చంద్రబాబును అరెస్టు చేసిన నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో.. ఆ పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం బాలకృష్ణ మాట్లాడారు.“తప్పు చేయనప్పుడు దేవుడికి కూడా భయపడాల్సిన అవసరం లేదు. సీఎం జగన్ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారు. ఏ ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారు. ఆయనపై స్కిల్ కేసును రాజకీయ కక్షతోనే పెట్టారు” అని బాలకృష్ణ ఆరోపించారు. ఈ సమావేశంలో ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, యనమల రామకృష్ణుడు, నక్కా ఆనంద్‌బాబు, అశోక్ బాబు, బీద రవిచంద్ర, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబు మాజీ వ్యక్తిగత కార్యదర్శి సస్పెండ్

అమరావతి: ఈరోజు ప్రతినిధి: తెదేపా అధినేత చంద్రబాబు మాజీ వ్యక్తిగత కార్యదర్శి (పీఎస్) పి.శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు..సర్వీసు నిబంధనలు అతిక్రమించి ఉన్నతాధికారులకు తెలపకుండా ఆయన అమెరికా వెళ్లారని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీని కారణంగా ఆయన పరారీలో ఉన్నట్లు భావిస్తూ.. చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సచివాలయంలోని ప్రణాళికా విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా శ్రీనివాస్ ఉన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో శ్రీనివాస్‌ను కూడా సీఐడీ నిందితుడిగా చేర్చింది..

## సెక్షన్ 41ఎ పోలీసు అధికారి ముందు హాజరు నోటీసు



ఈరోజు ప్రతినిధి: 1 41A. పోలీసు అధికారి ముందు హాజరు నోటీసు. (1) 2 పోలీసు అధికారి, సెక్షన్ 41లోని సబ్-సెక్షన్ (1) నిబంధనల ప్రకారం ఒక వ్యక్తిని అరెస్టు చేయనవసరం లేని అన్ని సందర్భాల్లో, సహేతుకమైన ఫిర్యాదు చేసిన వ్యక్తిని నిర్దేశిస్తూ నోటీసు జారీ చేయాలి అతని ముందు లేదా నోటీసులో పేర్కొన్న ఇతర స్థలంలో హాజరు కావడానికి అతను గుర్తించదగిన నేరానికి పాల్పడ్డాడని లేదా నమ్మదగిన సమాచారం అందింది, లేదా సహేతుకమైన అనుమానం ఉంది.(2) అటువంటి నోటీసు ఎవరికైనా జారీ చేయబడినప్పుడు, నోటీసు యొక్క నిబంధనలను పాటించడం ఆ వ్యక్తి యొక్క విధి.(3) అటువంటి వ్యక్తి నోటీసుకు కట్టుబడి మరియు కొనసాగిస్తున్నప్పుడు, నోటీసులో పేర్కొన్న నేరానికి సంబంధించి అతన్ని అరెస్టు చేయకూడదు, కారణాల కోసం నమోదు చేయబడితే తప్ప, పోలీసు అధికారి అతను తప్పక ఉండవలసి ఉంటుందని అభిప్రాయపడ్డారు. అరెస్టు చేశారు.3 (4) అటువంటి వ్యక్తి, ఏ సమయంలోనైనా, నోటీసు యొక్క నిబంధనలను పాటించడంలో విఫలమైతే లేదా తనను తాను గుర్తించడానికి ఇష్టపడకపోతే, పోలీసు అధికారి, ఈ పక్షంలో సమర్థ న్యాయస్థానం ఆమోదించిన అటువంటి ఆదేశాలకు లోబడి ఉండవచ్చు. , నోటీసులో పేర్కొన్న నేరానికి అతన్ని అరెస్టు చేయవచ్చును. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో నారా లోకేష్ కి ఇచ్చిన నోటీస్ ఇందుకు ఉదాహరణ....అశోక్ కుమార్,అడ్వకేట్ ఎ.పి.హైకోర్ట్,విజయవాడ.సెల్.9440711998.

## చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ ఆధ్వర్యంలో లివర్ వ్యాధిగ్రస్తునికి 30,100 ఆర్థిక సహాయం



అన్నమయ్య జిల్లా :ఈరోజు ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని కేఎస్ అగ్రహారం గ్రామానికి చెందిన మోడపోతుల నరసింహులు గత కొంతకాలంగా లివర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలిసిందే అదే గ్రామానికి చెందిన పెయింటర్ పెంచలయ్య చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ వ్యవస్థాపకులు మన్నూరు భాస్కర్ రెడ్డి కి నరసింహులు లివర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలియజేయగా ఆయన వెంటనే చలించిపోయి చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ వాట్సాప్ గ్రూపు ద్వారా అలాగే సోషల్ మీడియా గ్రూపుల ద్వారా తెలియజేయగా మోడపోతుల నరసింహులు సమస్య పగవాడికి కూడా రాకూడదని స్వచ్ఛందంగా దాతలు స్పందించి కొందరు స్నేహితుల ద్వారా నరసింహులు సమస్యను వివరించిన వెంటనే సహాయం చేశారు నాలుగు రోజుల నుండి ఈ సమస్యను తెలియజేయగా దాతల ద్వారా వచ్చిన అమౌంట్ 30,100 రూపాయలు శనివారం బాధితుడు కుటుంబానికి చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సంస్థ వారు అందజేశారు సిహెచ్ఎస్ సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ సభ్యులకు అలాగే సోషల్ మీడియా ద్వారా స్పందించిన దాతలకు సిహెచ్ఎస్ సంస్థ తరపున సహాయం చేసిన దాతలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే బాధితుడు నరసింహులు ను శనివారం తిరుపతి రుయా హాస్పిటల్ నుండి మెరుగైన చికిత్స కొరకు ఏలూరు సీఎం సి కి తీసుకు తీసుకువెళ్లారని కుటుంబ సభ్యుల మేరకు వారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్, గాల శివారెడ్డి,తిరుమలరెడ్డి, పెయింటర్ పెంచలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పిలుపు మేరకు మోత మోగిద్దాంలో పాల్గొన్న రాజు సోలంకి జైన్



ఈరోజు ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సెప్టెంబర్ 30 రాత్రి 7 గంటలకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకుడు వాణిజ్య విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు రాజు సోలంకి జైన్ మరియు కొంతమంది వన్ టౌన్. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం సాయంత్రం ఏడు గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా మోత మోగిద్దాం కార్యక్రమం చేపట్టడం జరిగింది... ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు వ్యాపారస్తులు కూడా చంద్రబాబు నాయుడు కి జరిగిన అన్యాయాన్ని నిడదీస్తూ అక్రమ అరెస్టును ఖండిస్తూ పెద్దలు చెందులో అంతా కూడా అన్ని సందుల్లో వీధిలో కూడా మాత మోగించిన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని చాటారు: కేటీఆర్



ఖమ్మం: ఈరోజు ప్రతినిధి: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎన్టీఆర్ ఆరాధ్య దైవమని తెలంగాణ మంత్రి కేటీఆర్ కొనియాడారు. ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్‌పై రూ.1.37 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ పార్క్ సహా విగ్రహాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి కేటీఆర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.“ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఎంతో ఆప్తుడు విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు ఎన్టీఆర్. రాముడు ఎలా ఉంటాడో తెలియదు.. కృష్ణుడు ఎలా ఉంటాడో తెలియదు.. మాకు రాముడైనా, కృష్ణుడైనా ఆయనే. భారత దేశంలో తెలుగు వారంటూ ఉన్నారని గుర్తించేలా చేసింది ఎన్టీఆరే. చరిత్రలో మహనీయుల స్థానం ఎప్పటికీ చిరస్మరణీయంగా ఉంటుంది. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం నా అదృష్టం. నాకు తారక రామారావు పేరు ఉండటం చాలా సంతోషంగా ఉంది. తారక రామారావు పేరులోనే పవర్ ఉంది. ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పారు. దక్షిణ భారత దేశంలో అన్న ఎన్టీఆర్ సహా ఇప్పటివరకూ హ్యాట్రిక్ ఎవరూ కొట్టలేదు. అది సీఎం కేసీఆర్‌కు త్వరలో సాధ్యమవుతుంది” అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## పిట్టలగూడెం మైనారిటీ గురుకుల కళాశాలను సందర్శించిన ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు.



గుర్రంపోడు:ఈరోజు ప్రతినిధి: గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మైనారిటీ గురుకుల కళాశాలను శనివారం జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా మంచికంటి కళాశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని కళాశాల ఆవరణలోని చేతి పంపు రిపేరు చేయించి నూతన చేతిపంపు సెట్టు మరియు బోరు పంపు సెట్టును ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలోని పరిసర ప్రాంత మైనారిటీ విద్యార్థులకు చక్కటి విద్య,ఉచిత వసతి,భోజన సదుపాయం అందుబాటులోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి తోడ్పడుతుందని అందుకు సంబంధించి తమ నుండి కూడా పూర్తి సహకారం ఎల్లవేళలా ఈ కళాశాలకు ఉంటుందని తెలియజేశారు. పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు,కళాశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, స్థానిక సర్పంచ్ పోలె రాములమ్మ రామచంద్రం,కొయిగూరవాని బావి ఎంపీటీసీ పురం హేమలత వేణు, బొల్లారం సర్పంచ్ కామల్ల రేవతి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుడు పోతిన మహేష్ పుట్టినరోజునవ్యాపారస్తులకి తోపుడు బండ్లు పంపిణీ



ఎన్టీఆర్ జిల్లా ఈరోజు ప్రతినిధి: విజయవాడ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ జన్మదిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద మధ్యతరగతి కుటుంబాలకు జీవన ఉపాధి నిమిత్తం వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన పోతిన వెంకట మహేష్ తో పాటు పశ్చిమ నియోజకవర్గం ఉన్నటువంటి 22 డివిజన్ల అధ్యక్షులు. కార్యదర్శులు ..జనసైనికులు.. వీర మహిళలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా లోకేష్ కి 41 ఏ నోటిసులు ఇచ్చిన సిఐడి అధికారులు



న్యూఢిల్లీ ఈరోజు ప్రతినిధి: ఢిల్లీఅశోకా రోడ్డు 50 లోని ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో లోకేష్.ఎంపీ జయదేవ్ కార్యాలయానికి వచ్చిన సిఐడి అధికారులు.లోకేష్ కి 41 ఏ నోటిసులు ఇచ్చిన సిఐడి అధికారులు.నోటిసులు అందుకున్న లోకేష్.అక్టోబర్ 4 న ఉదయం 10 గంటలకు సిఐడి కార్యాలయానికి విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్న సిఐడి అధికారులు.

# సినిమా షో

## 'సలార్' : ప్రభాస్ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ లేటెస్ట్ మూవీ సలార్ డిసెంబర్ 22న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి రానున్న విషయం తెలిసిందే. ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ మూవీలో శృతి హాసన్ హీరోయిన్ గా నటించగా హొంబలె ఫిలిమ్స్ బ్యానర్ పై విజయ్ కిరాగందూర్ భారీ స్థాయిలో నిర్మించారు. మొదటి నుండి అందరిలో భారీ అంచనాలు కలిగిన సలార్ కి రవి బస్రూర్ సంగీతం అందించగా భువన గౌడ ఫోటోగ్రఫి అందించారు. అతి త్వరలో సలార్ నుండి సాంగ్స్ తో పాటు ట్రైలర్ కూడా రానున్నాయి. కాగా మ్యాటర్ ఏమిటంటే, యుఎస్ఏ లో సలార్ ని 1979 కి పైగా లొకేషన్స్ లో గ్రాండ్ లెవెల్లో రిలీజ్ కానుందని తాజాగా మేకర్స్ తెలిపారు. ఇంత భారీ స్థాయిలో యుఎస్ఏ లో రిలీజ్ అవుతున్న తొలి సినిమా సలార్ కావడం విశేషం. మరోవైపు షారుఖ్ ఖాన్ డన్కి అలాగే హాలీవుడ్ మూవీ ఆక్వా మ్యాన్ 2 మూవీస్ కూడా అదే సమయంలో రిలీజ్ కానున్నప్పటికీ ఏమాత్రం కంప్రమైజ్ కాకుండా అక్కడ ఇంత భారీ స్థాయిలో సలార్ ని రిలీజ్ చేసేందుకు మేకర్స్ ఫిక్స్ అయ్యారు. తప్పకుండా తమ మూవీ అన్ని భాషల్లో అలానే అన్ని ప్రాంతాల్లో అదరగొట్టే కలెక్షన్ రాబట్టి మంచి విజయం అందుకుంటుందని సలార్ టీమ్ అభిప్రాయపడుతోంది.

## టాక్..నాని నెక్స్ట్ లో తమిళ యంగ్ హీరోయిన్?



నాచురల్ స్టార్ నాని హీరోగా ఇప్పుడు తన కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రం 30 వ సినిమా "హాయ్ నాన్న" లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని యంగ్ దర్శకుడు శౌర్యువ్ తెరకెక్కిస్తూ దర్శకునిగా పరిచయం అవుతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత నాని తన కెరీర్ లో 31వ సినిమాని దర్శకుడు వివేక్ ఆత్రేయ తో చేయనున్న సంగతి తెలిసిందే. తనతో ఆల్రెడీ చేసిన "అంటే సుందరానికీ!" చిత్రానికి మంచి మార్కులు కూడా వచ్చాయి.దీనితో రెండో సినిమా కోసం అందరిలో మంచి అసతి నెలకొనగా ఈ చిత్రంని అయితే దర్శకుడు సాలిడ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా అయితే తెరకెక్కిస్తున్నాడు. మరి ఈ చిత్రంలో అయితే హీరోయిన్ గా ఎవరు చేస్తారు అనేది ఇన్ని రోజులు ఆసక్తిగా మారగా ఫైనల్ గా అయితే ఇప్పుడు తమిళ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ లాక్ అయ్యింది అని తెలుస్తుంది. దీనితో ఈ ఇంట్రెస్టింగ్ పెయిర్ ఫిక్స్ అయ్యింది అని చెప్పాలి. అలాగే దీనిపై అధికారిక క్లారిటీ రానున్న రోజుల్లో రానుంది.

## సంక్రాంతికి సుందర్ దెయ్యాలు





వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాలు రిలీజ్ చేయడం కోసం ఇప్పటి నుంచి స్లాట్ బుక్ చేసేసుకుంటున్నారు. ఇప్పటికే టాలీవుడ్ లో నాలుగు సినిమాలు సంక్రాంతి బరిలో పోటీకి సిద్ధంగా ఉన్నాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం సంక్రాంతికి రావడం ఖాయంగా అయిపోయింది. అలాగే ప్రశాంత్ వర్మ సూపర్ హీరో మూవీ హనుమాన్ కూడా రిలీజ్ కానుంది. రవితేజ ఈగల్ తో రాబోతున్నాడు. అలాగే నాగార్జున నా సామి రంగా అంటూ రెడీ అవుతున్నారు. ఇలా స్ట్రైట్ తెలుగు సినిమాలే నాలుగు సంక్రాంతికి రాబోతున్నాయి. ఇవి కాకుండా ఇప్పుడు తమిళ్ డబ్బింగ్ సినిమాలు కూడా వీటికి పోటీగా సంక్రాంతి రేసులో ప్రేక్షకుల ముందుకి రావడానికి సిద్ధంగా ఉన్నాయి. శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతోన్న ఫిక్షనల్ స్టోరీ అయలన్ సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రం తమిళ్ తో పాటు తెలుగులో కూడా ప్రేక్షకులని పలకరించనుంది. ఇప్పుడు సుందర్ సి నుంచి వచ్చే అరణ్మణి సిరీస్ లో 4వ మూవీ తెరకెక్కుతోంది. ఇందులో రాశీఖన్నా, తమన్నా బాటియా కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ అరణ్మణి సిరీస్ లో వచ్చే హర్రర్ చిత్రాలు తెలుగులో ఎవరేజ్ టాక్ తెచ్చుకున్న తమిళనాట హిట్ అవుతున్నాయి. అందుకే సుందర్ సి ఈ సిరీస్ ని కొనసాగిస్తున్నారు. ఇందులో నాలుగో చిత్రంలో రాశీఖన్నా, తమన్నా ఇద్దరూ దెయ్యాలుగా నటిస్తున్నారంట.వారితో ప్రేక్షకులని భయపెట్టడానికి సిద్ధమైన సుందర్ సి ఈ చిత్రాన్ని తెలుగులో కూడా రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. తమిళంలో సంక్రాంతి రేసులో ఒక్క అయలన్ మూవీ తప్ప పెద్ద సినిమాలు ఏవీ రిలీజ్ కావడం లేదు. అందుకే తన అరణ్మణి 4ని ఆ టైంలో ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్లాన్ లో ఉన్నారు. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ చేస్తారంట. కచ్చితంగా ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందని కాన్ఫిడెంట్ గా ఉన్నారు. తెలుగులో పెద్ద సినిమాల మధ్య ప్రేక్షకులకి రీచ్ కాకున్నా తమిళంలో మాత్రం కచ్చితంగా వర్క్ అవుట్ అవుతుందని నమ్ముతున్నారంట. అందుకే సంక్రాంతికి తన చిత్రాన్ని రిలీజ్ చేయాలనే ఆలోచనలోనే సుందర్ సి ఉన్నట్లు కోలీవుడ్ సర్కిల్ లో వినిపిస్తోన్న మాట.

## గుంటూరు కారం మెలోడీ.. రెండింటిలో ఏదో ఒకటి



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం సినిమా ఫస్ట్ సాంగ్ ఎప్పుడు వస్తుందో అని ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సాంగ్ అప్డేట్ విషయంలో ఎంత ఆసక్తిగా ఉన్నారో అంతే టెన్షన్ తో కూడా ఉన్నారు అని చెప్పాలి. ఎందుకంటే ఇటీవల కాలంలో మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఇచ్చినా ట్యూన్స్ అంతగా క్లిక్ కావడం లేదు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో కూడా అతను కిక్ ఇవ్వడం లేదు అని రొటీన్ గానే కొడుతున్నాడు అనే విధంగా కామెంట్స్ కూడా వస్తున్నాయి. అప్పుడు తిట్టి ఇప్పుడు పొగిడాడు! దీంతో ఇప్పుడు త్రివిక్రమ్ కాంబినేషన్లో మహేష్ బాబు కోసం అతను ఎలాంటి ట్యూన్ రెడీ చేశాడు అనేది ఆసక్తిగా మారింది. త్రివిక్రమైతే మంచి ట్యూన్స్ ఇచ్చేవరకు అసలు వదిలి పెట్టడు. అల.. వైకుంఠపురములో.., అరవింద సమేత సినిమాలకు తమన్ ఇచ్చిన మ్యూజిక్ బాగానే వర్కౌట్ అయింది. కాబట్టి ఈ సినిమాకు కూడా థమన్ చేత మాటల మాంత్రికుడు మంచి మాటలు సిద్ధం చేయిస్తాడు అని ఓ వర్గం ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఇక ఈ మొదటి సాంగ్ ఎలా ఉంటుంది ఎప్పుడు వస్తుంది అనే విషయంలో ఇప్పటికే కొన్ని లీక్స్ వచ్చాయి. నిర్మాత నాగవంశి అయితే ఈ సినిమా ఫస్ట్ సాంగ్ దసరా కంటే ముందే ఉంటుంది అని ఇటీవల క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇన్ సైడ్ టాక్ ప్రకారం మొదటి పాట మెలోడీగా ఉండబోతుందట. ఇక ఆ పాటను అనురాగ్ కులకర్ణి పాడినట్లుగా తెలుస్తోంది. అయితే రెండు వెర్షన్లలో పాటలను రచించినట్లు సమాచారం. ఒకరు రామ జోగయ్య శాస్త్రి, మరొకరు కాసర్ల శ్యామ్ ఇద్దరితో కూడా రెండు వర్షన్స్ రాయించగా అనురాగ్ కులకర్ణి ఆ రెండిటిని పాడినట్లుగా తెలుస్తోంది. ఇక ఏది బాగుంటే దాన్ని ఫైనల్ చేసి త్వరలోనే అప్డేట్ ఇవ్వాలని అనుకుంటున్నారు. దసరా కంటే ముందే పాట ఆడియన్స్ ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమాను 2024 సంక్రాంతికి విడుదల చేయాలని అనుకుంటున్న విషయం తెలిసిందే. వాయిదా పడే అవకాశం ఉంది అని ఆ మధ్య టాక్ వినిపించినప్పటికీ అందులో ఎలాంటి నిజం లేదు అని నిర్మాతలు క్లారిటీ ఇచ్చేశారు.


## తారక్ 31 పై ప్రశాంత్ నీల్ ఇంట్రెస్టింగ్ అప్డేడ్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. అయితే ఆ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి తీసుకెళ్తారు? అన్నదానిపై సరైన క్లారిటీ లేదు. మరోవైపు టైగర్ 'దేవర' షూటింగ్ లో బిజీగా ఉండటం...కొరటాల శివ తెరకెక్కిస్తో న్న ఆ సినిమా షూటింగ్ కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. దీంతో ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ పై క్లారిటీ మిస్ అయింది. ఈ ఏడాది ప్రారంభం అవుతుందా? వచ్చే ఏడాది మొదలు పెడతారా? అన్న దానిపై అభిమానుల్లో పెద్ద ఎత్తున చర్చ సాగింది. తాజాగా వాటన్నింటికి ప్రశాంత్ నీల్ తెర దించేసారు. ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభిస్తారు? అన్నది రివీల్ చేసారు. తారక్ అభిమానులు చిల్ అయ్యే వార్త ఒకటి వెల్లడించారు. తారక్ తో తన సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ లేదా మేలో ప్రారంభమవుతుందని ప్రకటించారు. అప్పుడు తిట్టి ఇప్పుడు పొగిడాడు! అంటే 'దేవర' రిలీజ్ అయిన వెంటనే ఈ కాంబినేషన్ సెట్స్ కి వెళ్లిపోతుందని అధికారికంగా క్లారిటీ వచ్చేసింది. ఇక ఈ ప్రాజెక్ట్ పై తారక్ అభిమానుల్లో ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం ప్రభాస్ తో 'సలార్' తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా డిసెంబర్ లో రిలీజ్ అవుతుం ది. ఈ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గనుక భారీ విజయం సాధిస్తే తారక్ 31 పై అంచనాలు ఇంకా పీక్స్ కి చేరిపోతాయి. ఇప్పటికే ఈ సినిమా స్టోరీ లైన్ ఎలా ఉంటుంది? ఎలాంటి అంశాన్ని తీసుకున్నారని ప్రేక్షకాభిమానుల్లో ఒకటే ఉత్కంఠ నెలకొంటుంది. భారీ యాక్షన్ చిత్రని క్లారిటీ ఉంది గానీ కంటెంట్ ఎలా ఉండబోతుంది అన్న ఆసక్తి రేకెత్తిస్తుంది. మరి ఆ సంగతేంటో తెలియాలంటే ఇంకా కొన్ని నెలలు ఆగాల్సిందే. సలార్ డిసెంబర్ లో రిలీజ్ అవుతోన్న నేపథ్యంలో ప్రశాంత్ ఆ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు.



## "చరణ్ 16" పై ఇంట్రెస్టింగ్ అప్డేట్.!



గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇప్పుడు మావెరిక్ దర్శకుడు శంకర్ తో "గేమ్ చేంజర్" అనే సెన్సేషనల్ ప్రాజెక్ట్ ని చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ భారీ సినిమా అనంతరం చరణ్ తన కెరీర్ 16వ సినిమాని దర్శకుడు బుచ్చిబాబు సానా తో చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విషయంలో అయితే చరణ్ సూపర్ కాన్ఫిడెన్స్ లో ఉండగా ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే ఈ చిత్రానికి పాన్ ఇండియా మ్యూజిక్ డైరెక్టర్ ఏ ఆర్ రెహమాన్ వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే.మరి ఇప్పుడు ఇంట్రెస్టింగ్ అంశం ఏమిటంటే ఈ చిత్రానికి రెహమాన్ ఇప్పుడు ఆల్రెడీ ఓ సాంగ్ ని కంపోజ్ చేయడం అది ఓకే కూడా అయిపోవడం జరిగిందని తెలుస్తుంది. అంతే కాకుండా మిగతా మ్యూజికల్ పనులు కూడా ఈ చిత్రానికి ఇప్పుడు జరుగుతున్నాయి అని టాక్. దీనితో అయితే మేకర్స్ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో ముందుకు వెళ్తున్నారని చెప్పాలి.

Edited, Printed Published & Owned by ASVI Media Pvt, Printed at ASVI Media Pvt Ltd, Road no 10 Banajarahills Hyderabad-500080. TS.
And Published at Road no 10 Bnajarahills Hyd-80. ASVI Media RNI TELTEL/2021/55761.